# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 12, మార్చి 2024 | 16 పేజీలు




2లో...

## నేడు బీఆర్ఎస్ పార్టీ
# బహిరంగసభ

- పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- కరీంనగర్ కదనభేరి సభతో ఎన్నికల శంఖారావం
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: కరీంనగర్ కదనభేరి సభతో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగుల నివాసంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో బిఆర్ఎస్ పార్టీ కదన భేరీ సభ నిర్వహిస్తుందని, ఈ సభలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొని ప్రసగించనున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

## డిఎస్పీ ప్రణీత్‌రావు
# అరెస్ట్..?

### ధృవీకరించని సిరిసిల్ల పోలీసులు

2లో..



సిరిసిల్ల బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎస్ఐబి మాజీ డిఎస్పీ ప్రణీత్‌రావును అరెస్ట్ చేశారని ప్రచారం జరిగింది. సోమవారం ఉదయం నుంచి ప్రణీత్‌రావును హైదరాబాద్ పోలీసులు సిరిసిల్లలో అరెస్ట్ చేశారని మీడియాలో ప్రచారం అయినప్పటికి సిరిసిల్ల పోలీసులు మాత్రం ఆయన అరెస్ట్‌ను ధృవీకరించడం లేదు. దీంతో అసలు ప్రణీత్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారా...లేదా అనుమానాలు రేకేత్తిస్తున్నాయి.




# నేడు బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001లో కేసీఆర్ పార్టీని స్థాపించారని, అప్పటి నుండే ఉద్యమాలకు, ఎన్నికలకు కరీంనగర్ జిల్లా కేంద్రంగానే శ్రీకారం చుట్టి, విజయాలు సాధించామన్నారు. మలి దశ ఉద్యమం ఇక్కడి నుండే ప్రారంభం అయిందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారని అన్నారు. మిషన్ కాకతీయ, భగీరథ, రైతు బంధు, ఫించన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశారని తెలిపారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినబడాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కరీంనగర్ రుపు రేఖలు మార్చింది మాజీ ఎంపీ వినోద్ కుమార్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలల పాలనపై రైతులు, ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ఈ సభలో మాట్లాడుతారని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎంపి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల శంఖారావం కరీంనగర్ నుండే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల బాధ, గోస పార్లమెంట్‌లో వినిపించేది బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రమేనని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు గెలిపించాలో నేడు కేసీఆర్ బహిరంగ సభలో చెప్తారని అన్నారు. మేడిగడ్డ దగ్గర పిల్లర్లు కుంగితే ఎందుకు మరమ్మతులు ప్రభుత్వం చేపట్టడం లేదని ప్రశ్నించారు. వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తుందన్నారు. నిర్మాణ లోపమా ..? లేక సాయిల్‌లో ఏమైనా మర్పులు వచ్చాయా, ఎం జరిగింది అని వెంటనే తెలుసుకొని మరమ్మతులు చేపట్టి రాష్ట్ర ప్రజల సాగు నీరు, త్రాగు



నీటి అవసరాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీర్చాలన్నారు. లెక్కలు వేసుకొని రాష్ట్రంలో ప్రజాపరిపాలన చేయలేమన్నారు. గోదావరి నది జలాలకు కరీంనగర్ జంక్షన్‌గా ఉందన్నారు. ఈ మధ్య కాలంలో నీళ్ళు లేక, పొలాలు ఎండిపోవడంతో ఒక రైతు వరి పంటకు నిప్పు పెట్టారని ఆరోపించారు. తెలంగాణ రైతులకు గోస వచ్చిందన్నారు. రైతు బంధు, ఎరువులు, సాగునీరు సకాలంలో ఇచ్చినప్పుడే రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధ్యమన్నారు. కేసీఆర్ నాయకత్వం తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎండాకాలంలో సైతం తెలంగాణలో నీరు ఉందన్నారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. బహిరంగ సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో నగర మేయర్ సునీల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టాలి


**ముస్తాబాద్, ప్రభాతవార్త:** వేసవి దృష్ట్యా తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టాలని ఎంపిపి శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య అధికారులకు సూచించారు. ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి శరత్ రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఎండాకాలం వచ్చేసిందని, స్పెషల్ అధికారులు ప్రజలకు తాగునీటి, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి పట్టాలు లేకుండా ఇతర గ్రామస్తులు గుడిసెలు, ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని, దీనిపై సమగ్ర విచారణ చేసి పట్టాలు లేని వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్కడి నుంచి వారిని ఖాళీ చేయించి, అర్హులైన వారిని గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో అధికారులు ఫీజు నియంత్రణ చేయాలని, పదవ తరగతి పరీక్షలు వచ్చాయి కాబటి ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామంటారు కాబట్టి అధికారులు ఈ విషయంపై నిఘా పెట్టాలని అన్నారు. ముసా _బాద్ పట్టణానికి



అందుబాటులో కొన్ని వెంచర్లు వేస్తున్నారని, అనుమతులు లేకుండా వెంచర్లు వేసే వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మధ్య కాలంలో విలేకరులపై కేసులు పెడుతున్నారని, అలాంటి వాటికి అధికారులు గానీ, ప్రజాప్రతినిధులుగానీ ప్రోత్సహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర సందుపట్ల అంజిరెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిలు, ఎంపిడిఓ భాస్కర్ శర్మ, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యేతో సహా 14 మంది బిఆర్ఎస్ నేతలపై కేసు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మేరుగు లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేతో సహా 14 మంది బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 6, 2024న ఎన్టీపీసీలోని లక్షిమ నర్సింహ గార్డెన్స్ వద్ద బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు, కృష్ణవేణి, పగడపల్లి నారాయణ, గఫార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, బుల్లెటు శ్రీను, జావిద్ పాషా, భాషాంపల్లి శ్రీనివాస్, మూల విజయా రెడ్డి, అయిత శివ కుమార్, శ్రావణ్‌లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఈ విషయంపై పట్టణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మేరుగు లింగయ్య ఫిర్యాదుతో ఎన్టీపీసీ పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా ఎన్టీపీసీ ఎస్ఐ టి.ఉదయ్ కిరణ్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మిగతా నాయకులకు 41 ఎ సిఆర్‌పిసికింద నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్టం కోసం కోట్లాడి తెలంగాణ తీసుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి రాష్టాన్ని అభివృద్ధికి దిశగా తీసుకెళ్లి అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అని కొనియాడారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశామని, దీంతో పోలీసులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇలాంటి కేసులకు భయపడబోయేది లేదని అన్నారు.



## డిఎస్పీ ప్రణీత్‌రావును అరెస్ట్..?

మొదటి పేజి తురువాయి..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సాక్ష్యాలు తారుమారు చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్‌రావుపై హైదరాబాద్‌లో కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐబి డిఎస్పీగా పని చేస్తున్న ప్రణీత్‌రావును ఇటీవలనే డిసిఆర్‌బికి బదిలీ చేశారు. బదిలీ అయిన వారం రోజుల్లోనే ఫోన్ ట్యాపింగ్ భయటకు రావడంతో ఆయనను పోలీస్ ఉన్నాతాధికారులు సస్పెండ్ చేసి జిల్లా విడిచి వెళ్లవద్దని అంక్షలు విదించారు. అసలు ప్రణీత్‌రావు సిరిసిల్లలోనే ఉన్నాడా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రణీత్‌రావును అరెస్ట్ చేసి తీసుకెళ్ళినట్లు ప్రచారం జరగడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది. రాత్రి వరకు కూడ సిరిసిల్ల పోలీసులు ప్రణీత్‌రావుకు సంబందించిన సమాచారం తమకు తెలియదని చెబుతుండడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అసలు ప్రణీత్‌రావును అరెస్ట్ చేశారా... లేదా...అనే విషయం గందరగోళంగా మారింది.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరంగా పరిష్కరించాలి

మొదటి పేజి తరువాయి..



సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయ విధులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని పలుమార్లు సూచించినప్పటికీ పలు అధికారులు ఆలస్యంగా రావటం వల్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్త చేస్తూ, భవిష్యత్‌లో తీరు మార్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పని చేస్తున్న ప్రతి జిల్లా అధికారి కార్యాయంలో అవసరమైన సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని, ప్రతి జిల్లా అధికారికి తప్పనిసరిగా ప్రత్యేకమైన క్యాబిన్ ఉండే విధంగా అవసరమైన పార్టీషన్ చేసుకోవాలని, అదేవిధంగా కార్యాలయానికి అవసరమైన సామగ్రి, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్.మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జగిత్యాల జిల్లా బీమారం మండలం వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన 23 సంవత్సరాల మైదం సాయి కుమార్ అనే వ్యక్తి ఒక మైనర్ అమ్మాయిని జగిత్యాల జిల్లాలో కిడ్నాప్ చేసి, వేములవాడకు తీసుకు వచ్చి ఒక రూమ్ అద్దెకు తీసుకొని బలవంతంగా రేప్ చేశాడని, అమ్మాయి సంబంధీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్, రేప్, ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద ఆ యువకునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ముత్తారం, ప్రభాతవార్త:** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిఎసిఎల్ ఎఇ ఆపరేషన్ హనుమ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఖమ్మంపల్లి అగ్రికల్చర్ ఫీడర్‌లో ఉదయం 8గంటల నుంచి 14గంటల వరకు 11 కెవి లైన్‌పై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు క్రమంలో ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు.

# అడవీ పందుల దాడిలో ఉపాధి హామీ కూలీలకు గాయాలు

ౘచందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధి కూలీలపై అడవీ పందులు దాడి చేసిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సతీష్ తెలిపిన వివరాల ప్రకారం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన 170 మంది కూలీలు స్థానిక లొంక అడవీ ప్రాంతంలో కండిత కందకాల పనులు నిర్వహిస్తుండగా, అటవీ ప్రాంతం నుంచి గుంపులుగా అడవీ పందులు రావడంతో ఉపాధి హామీ కూలీలు భయాందోళనకు గురయ్యారు. కూలీలు పరిగెత్తుకుంటూ వెళ్లగా, అక్కడే ఉన్న బైరగోని శంకరవ్వ (50), అరెల్లి నర్సవ్వ అనే ఇద్దరు మహిళలపై అడవీ పందులు దాడి చేశాయి. ఇందులో శంకరమ్మకు తీవ్ర గాయాలు కాగా, తీవ్రంగా గాయపడ్డ శంకరవ్వను వేములవాడ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వీరితోపాటు మరో ఇద్దరి మహిళలకు స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలటిపారు. అటవీ ప్రాంతం నుంచి దాహం కోసం అడవీ పందులు మైదాన ప్రాంతానికి రావడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. అడవీ పందుల దాడిలో గాయపడ్డ



వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# లక్ష్మీపూర్ సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సొసైటీ చైర్మన్ పన్నాల తిరుపతిరెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

గతంలో రైతుల ప్రయోజనం కోసం ఉద్యమాలు చేస్తే రాజకీయ ప్రయోజనాల కోసం రద్దు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఇకనైనా కొనుగోలు చేయాలని సొసైటీ చైర్మన్ పన్నాల తిరుపతిరెడ్డి ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎంఎసిఎస్ లక్ష్మీపూర్ సొసైటీ, లలితా పరమేశ్వరి



(గుడి)ధర్మారం ఈ రెండు కొనుగోలు కేంద్రాల ఖరీఫ్ 2020-21 సీజన్లో ఎటువంటి కారణం లేకుండా వాటిని గతంలో రైతుల కోసం ఉద్యమాలు చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దానిని రద్దుచేయడం జరిగింది. ఇప్పుడు వాటిని ప్యాక్స్ జగిత్యాల వారు నిర్వహిస్తున్నారని ఎప్పటి లాగే మ్యాక్స్ లక్ష్మీపూర్ సొసైటీ, లలితా పరమేశ్వరి ధర్మారం సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇప్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషకు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన రైతు పరస్పర సహాయక సహకార సంఘం చైర్మన్ పన్నాల తిరుపతిరెడ్డి, వైస్ గర్వందుల గంగయ్య, డైరెక్టర్స్, కె. మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎ. రాజిరెడ్డి, ఎన్. రాజేశ్వర్‌రెడ్డి, ఇతర రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఇప్పుడు వచ్చే సీజన్లో నైనా తిరిగి మరల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని రైతు నాయకులు కోరారు.

## నేరాలు-దారుణాలు

### నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా సోమవారం అదే గ్రామానికి చెందిన ఉడుత కుమార్, చందుపట్ల శ్రీధర్ రెడ్డి, తాళ్ళపల్లి శ్రీనివాస్ అదే విధంగా మండలంలోని చల్లూరు మానేరు వాగు నుండి ఉమ్మర్ పాషాలు తమ ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వాటిని పట్టుకుని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

### బోర్ వెల్,ప్రహరీ గోడ నిర్మాణంకు భూమి పూజ చేసిన ఎంపీపీ రమాదేవి



కాల్వశ్రీరామ్‌పూర్,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో సోమవారం రోజున ఎంపీపీ నిధుల ద్వారా మూడు లక్షల రూపాయల నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంకు ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి భూమి పూజ చేశారు. అలాగే పోచమ్మ ఆలయ సమీపంలో బోర్ వెల్ నిర్మాణంకు లక్ష ఇరవై వేల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే సైడ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఏడు లక్షల రూపాయలు కేటాయించినట్లు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కత్తెర్ల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

### నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శికి సన్మానం



ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఇటీవల నూతనంగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కుమార్‌ను గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యంగౌడ్ ఆధ్వర్య ంలో, సీనియర్ నాయకులు గొల్లపల్లి మల్లేష్‌గౌడ్ సమన్వయంలో నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు గొల్లపల్లి శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గోనే సురేష్, గోనె సంతోష్, బిసగోని రాజు, భూసారపు మహేష్, గుండ మహేష్, గొల్లపల్లి నర్సయ్య, గొల్లపల్లి సత్తయ్య, గోనె మల్లేశం, ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

### కారు బోల్తా-తప్పిన ప్రమాదం



గొల్లపల్లి,ప్రభాతవార్త :

అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటన గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలం శాతారం గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి దంపతులు తిర్మలాపూర్ గ్రామంలో ఉన్న జగిత్యాలకు డాక్టర్‌కు చెందిన మామిడి తోటను పరిశీలించడానికి వెళుతుండగా కారు బోల్తా పడి బెలున్లూ ఒపెన్ అవడంతో ప్రమాదం తప్పిందని కారు పాక్షికంగా ధ్వంసం కాగా ఇరువురు క్షేమంగా బయటపడ్డారు.

### ప్రభుత్వం కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలి

-తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. సోమవారం సిఐటియి పవర్‌లూం వర్కర్స్ యూనియన్ మరియు అనుబంధ రంగాల అధ్వర్యంలో సిరిసిల్ల కాలేజి గ్రౌండ్ నుండి ర్యాలీ అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరపాటి రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మీద అధారపడి పని చేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా ప్రభుత్వం అర్డర్లు ఇవ్వకపోవడం వల్ల పవర్‌లూం వైపని, వార్పిన్, అసాములు జాపర్లు, గుమస్తాలతో పాటు వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన వారందరికి ఉపాధి లేకుండా పోయిందని దినితో కార్మికు కుటుంబాల పని లేకపోయిన కుటంబ పోషణ భారమై అర్థిక ఇబ్బందులతో పస్తులు ఉండే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని ఉద్యమిస్తే నాయకులను కార్మికులను అరెస్టు చేయడం అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య ప్రభుత్వన్ని చెప్పుకోనే కాంగ్రెస్ ప్రభుత్వనికి తగదు అక్రమ అరెస్టులు కేసులతో ఉద్యమాలను అపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్, అన్నల్దాస్ గణేష్, గోనే పర్శురాంలు, దేవదాస్, రమేష్, సత్యం, రవి, కిషన్, సంపత్, శ్రీనివాస్, వేణు, రాజు, సంపత్, సతీష్, కనకయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### రెండు గ్రామాల్లో గ్రామ సభలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ముప్పిరితోట, లోకపేట గ్రామాల్లో సోమవారం ఎంపీడీవో వై. భాస్కరరావు గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన ప్రణాళికలు వేసే ప్రారంభం కావడం వల్ల గ్రామాల్లో నీటిక కొరత లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభలు చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఐలయ్యయాదవ్, మాజీ ఎంపిటిసి పెద్దపల్లి దేవరాజ్, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

# ప్రజాపాలనకు చింత.. సైట్ మూసివేత

-గృహజ్యోతి పథకం దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు

-కాగితాలతో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

-అర్హులకు అవగహన కల్పించని అధికారులు

-బిల్లులు పెండింగ్ వారికి సబ్సిడీ

-రెగ్యూలర్‌గా ఉన్న వినియోగదారులకు మొండిచెయి

-ఎంపీడీవో కార్యాలయానికి దరఖాస్తుల వెల్లువత



కోనరావుపేట,ప్రభాతవార్త:

ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్రజా సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. ఏదో సమస్యతో ప్రజానీకం ప్రభుత్వ కార్యాలయాల, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినప్పటికి వారి సమస్యలు మాత్రం పరిష్కారం కాక ఎక్కడ వేసిన గొంగళి మాదిరిగానే మిగిలిపోతోంది. ఎన్నికల ముందు మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు నేరవేర్చుతామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆ పార్టీకే పట్టం కట్టారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టగానే రెండు గ్యారంటీలను నేరవేర్చింది. ఇటీవల ప్రజాపాలన పేరుతో అర్హులైనా వారందరి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. అర్హులై ఉండి దరఖాస్తులను సమర్పించకపోతే ప్రజా పాలన కింద నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 1 నుంచి జీరో కరెంట్ బిల్లులను అందజేస్తున్న సెస్ సిబ్బంది, మిగిలిన అర్హులైనా ఉన్నవారికి జీరో బిల్లులు అందకపోవడంతో ఆందోళనకు గురి అవుతున్నారు. 200 యూనిట్లు విద్యుత్తును ఉచితంగా అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడేమో తమకు ఉచితం ఇవ్వడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తిరిగి గృహజ్యోతికి ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలో అనే విషయం తెలియక తలలు పట్టుకుంటున్నారు. అర్హులు ఎంతమంది ఉన్నప్పటికి, గృహజ్యోతి పథకంలో భాగంగా అందరికి వర్తింపజేస్తామని విద్యుత్‌శాఖ ప్రకటించింది. అర్హులందరూ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికి, అంతా మంచిదే గానీ అల్లుని నోట్లో శని అన్న చందంగా తయారైంది, గృహజ్యోతి పథకం అర్హుల పరిస్థితి. ఎందుకంటే కొద్ది రోజులుగా ప్రజా పాలన సైట్ మూసివేసింది. గతంలో దరఖాస్తులు తీసుకున్నప్పటికి, అర్హులకు మొండి చెయి చూపించారు. ఇప్పుడు సైట్ మూసివేసున్నప్పటికి, మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇలా ఎన్ని సార్లు దరఖాస్తులు తీసుకుంటారోనని అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, సోమవారం ఆయా గ్రామాల నుంచి అర్హులైనా వారందరూ గృహజ్యోతి పథకం ద్వారా జీరో బిల్లు పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఎంపీడీవో కార్యాలయానికి పోటేత్తారు. గృహజ్యోతి పథకం కింద ఆహార భద్రత కార్డులు ఉన్న వారందరికి నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కాగా ఇప్పటికే కొందరు జీరో బిల్లులు పొందగా, మిగితా అర్హులకు రాకపోయే సరికి దరఖాస్తు చేసుకునేందుకు ఎంపీడీవో కార్యాలయానికి తరలివస్తున్నారు. అయితే గతంలో మాదిరిగానే గ్రామాల్లో సెస్ అధికారులు దరఖాస్తులు తీసుకున్న మాదిరిగానే మళ్లీ దరఖాస్తులు తీసుకుంటే బాగుండనీ, కొంత మంది మహిళలు,వృద్ధులు ఆయా గ్రామాల నుంచి రావడానికి అవస్థలు పడుతున్నారు. కరెంట్ బిల్లులు వేలలో పెండింగ్ ఉన్నప్పటికి, వారిని అర్హులను చేస్తూ, జీరో బిల్లును అందజేయగా,అర్హులై ఉండి, రెగ్యూలర్‌గా కరెంట్ బిల్లులు కట్టేవారికి మాత్రం జీరో బిల్లు అందజేస్తాలేరని ఆరోపిస్తున్నారు.అదేవిధంగా కొంత మంది గ్రామాల్లో అద్దెకు ఉంటున్న వారికి గృహజ్యోతి పథకం పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లోడ్ చేసేందుకు సైట్ పని చేయకపోవడంతో అధికారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అర్హులైనా వినియోగదారులు గృహజ్యోతికి ఏవిధంగా అప్లై చేసుకోవాలనే వాటి పై సెస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అవగహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే మిగితా మండలాల్లో సైట్ ఓపెన్ ఉన్నప్పటికి,కేవలం ఈ మండలంలో మాత్రం ఎందుకు మూసివేసిందోనని దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గృహజ్యోతి లబ్ధిదారులకు అర్హత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## చందాలతో వ్యక్తి దహనసంస్కారాలు

కోనరావుపేట,ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందగా స్థానికులు చందాలు పోగు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మ్యాన లింగమూర్తి (49) అనే చేనేత కార్మికుడు మృతి చెందాడు. స్థానికంగా లింగమూర్తి హోటల్ నడపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గత రెండు నెలలుగా నరా సంబధిత వ్యాధితో బాధపడుతుండగా, దాతల సహకారంతో హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కోసం తీసుకెళ్లారు. దీంతో ఆదివారం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తీసుకవచ్చి, అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా భారం కావడంతో స్థానికులు చందాలు పోగు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ కొక్కుల భారత, ఎంపీటీసీ మిర్యాల ప్రభాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషాలు పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటాం

-50 కిలో బియ్యం అందజేత

-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా



కోనరావుపేట,ప్రభాతవార్త:

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అదుకుంటుందనీ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా హామీ ఇచ్చారు. సోమవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వంగల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణ సాయంగా 50 కిలోలు బియ్యం ఇవ్వగా, వాటిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట నందయ్యగౌడ్, ఎక్కల్దేవి శ్రీనివాస్, అనిల్, దయాకర్, సంజీవ్, దేవారం, దేవేందర్, దేవయ్య, లచ్చయ్యలు ఉన్నారు.

## మున్నూరుకాపు అభివృద్ధికి సంఘటితం కావాలి

-మండల మున్నూరుకాపు అధ్యక్షుడు బాలరాజు



కోనరావుపేట,ప్రభాతవార్త:

మున్నూరు కాపు అభివృద్ధికి అందరు సంఘటితం కావాలని మండల మున్నూరుకాపు అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అన్ని గ్రామశాఖల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు కాపుల అభివృద్ధిని మరిచారని అన్నారు. పార్టీలకు అతీతంగా కాపు సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాపులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలన్నారు. మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల శాఖల అధ్యక్షులు, ఉప్పుల గంగయ్య పాల్గొన్నారు.

## ఈ రోడ్డును బాగు చేయండి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయితీలో ఉన్న కోణాలకుంట మీదుగా ఉషన్నపల్లి వెళ్లేరోడ్డు అధ్వానంగా మారింది. సుమారుగా ఈ రోడ్డు వేసి 20 సంవత్సరాలు అవుతుంది. ఇప్పటివరకు ఈ రోడ్డును పట్టించునేవారు కరువయ్యారు. కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయని దుస్థితి ఈ రోడ్డు ఉషన్నపల్లి మీదుగా లక్ష్మీపురం,పందిళ్ళ,ఓదెల మండలాలకి వెళ్లేవారికి అనువుగా ఉంటుంది. నిత్యం రైతులు పండించిన ధాన్యం సరఫరా సుల్తానాబాద్,పెద్దపల్లి,కరీంనగర్,జమ్మికుంటకు తరలించే వాహనాలు ఈ గుంతలలో వెళ్లడానికి వాహనదారులు భయపడుతున్నారు. రాత్రి పూట వెళ్లాలంటే ఏ గుంతల పడుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు పట్టించుకోని ఈ రోడ్డును బాగుచేయించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం



మానకొండూర్, ప్రభాతవార్త :

పోచంపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్చనప్రియదర్శినిపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని పోచంపల్లి-రంగపేట మోడల్ స్కూల్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణమంతా పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, ల్యాబ్, పాఠశాల ఆవరణమంతా చెత్తాచెదారం అపరిశుభ్రంగా కనిపిస్తూ, దుర్వాసన రావడంతో పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్లకూడా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. గతంలో పాఠశాలలో 10క్వింటాళ్ల బియ్యం అక్రమానికి గురైన విషయం ఏమైందని ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. మరోసారి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేపడుతానని, పాఠశాల అంతా పరిశుభ్రంగా ఉండాలని, మీఇంటి పరిసర ప్రాంతాలను ఇలానే ఉంచుకుంటార అని ప్రిన్సిపాల్‌పై ఎమ్మెల్యే మండిపడ్డారు. పాఠశాలల విద్యార్థులకు నీటి సమస్య ఉందని, అలాగే విద్యార్థులకు డైనింగ్ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పందించి బోరుపంపు, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, మద్రి ఓదెలు, గుడాల మహేందర్, శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అర్చనప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ గొల్లపల్లి మండల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి బిఆర్ఎస్‌పార్టీ సొంతం అని రాజకీయాల్లోనే బిఆర్ఎస్ పార్టీ ఒక బలమైన శక్తిగా ఉంద న్నారు. తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్‌రెడ్డి భాష, ప్రవర్తన, పద్దతిని ప్రజలు గమనిస్తున్నారని కెసిఆర్ పాలనలో ఒక చుక్క నీళ్ల రాలేదని విమర్శించిన జీవన్‌రెడ్డి ఇప్పుడు పొలాలకు ఎందుకు నీరందించటం లేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ కోట్ల అవినీతి చేశారని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని గత సంవత్సరం కురిసిన అధిక వర్షానికి మేడిగడ్డ ప్రాజెక్టులో ఒక్క పిల్లర్లు కుంగటంతో మొత్తం ప్రాజెక్ట్ పనికి రాదని దుష్ప్రచారం చేస్తున్నారని కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను నామ రూపాలు లేకుండా చేస్తానని ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్‌రెడ్డి అలా మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసిలు నక్క శంకరయ్య, గోస్కుల జలేంధర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ప్యాక్స్ చైర్మన్‌లు డా. రాజసుమన్‌రావు, మాదవరావు, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, కన్వీనర్ బోయపోతు గంగాధర్, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీంధర్, నల్ల శ్యామ్, మాజీ



ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, నాయకులు కచ్చు కొమురయ్య, బొజనపు శ్రీనివాస్, జనుప వెంకటేష్, కూన రాజేంధర్, మారంపల్లి బాబు, సామల వీరస్వామి, జనుప శ్రీనివాస్, కోమల్ల జెలేంధర్, సత్యం, లక్ష్మిరాజం, గంగారెడ్డి, తాజా మాజీ సర్పంచులు, ఉపసర్ప ంచులు ఎంపిటిసిలు, మహిళా నాయకురాల్లు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై వ్యాఖ్యలు విచారకరం

**బిజెపి మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్ అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో బండి సంజయ్ అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో పనులు చేయించి తమ నిధులుగా చెప్పుకుని కేటీఆర్ పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. పార్లమెంట్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌లా బండి సంజయ్ భూదాన్ భూములను కబ్జా చేయలేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి కార్యకర్తలంతా కలిసి కేటీఆర్ నాలుక కోస్తారని హెచ్చరించారు. ఎంతో అభివృద్ధి చేశానని గర్వంగా చెప్పుకునే కేటీఆర్ 9వ ప్యాకేజీ పనులు, కొత్తపల్లి డబుల్ రోడ్డు, పాత బ్రిడ్జిని కూల్చి కొత్తగా నిర్మించనున్న బ్రిడ్జి పనులు ఎందుకు నిలిచిపోయాయి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన దిగాలుతో కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో తనకే తెలువడంలేదని ఇక ముందు బండి సంజయ్‌ని కాని ప్రధాని నరేంద్రమోదీనిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి కార్యకర్తలు కేటీఆర్‌ను గ్రామాల్లో తిరుగనివ్వకుండా తరిమికొడుతారని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు యలేందర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పరుషగౌడ్, సీనియార్ నాయకులు రాజిరెడ్డి, యువ నాయకులు విగ్నేష్ నాగరాజుగౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలను సందర్శించిన ప్రభుత్వ విప్

**భీమారం,ప్రభాతవార్త :**

భీమారం మండలం దేశాయిపేట గ్రామంలోని సరస్వతీ మందిర్ జాతర మహోత్సవంలో, భీమారం మండల కేంద్రంలో భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు విప్‌కు మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఇట్టికార్యక్రమంలో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, జెడ్పిటిసి హరిచంద్రరావు, ఎంపిటిసి పల్లి అర్జున్, మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్‌గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## యువతకు, ఉద్యోగ, వ్యాపార అవకాశాలకు కృషి

**కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త :**



కోరుట్ల నియోజకవర్గ పరిధిలో యువతకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించడానికి తనవ ంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు మెట్‌పల్లిలో ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో సోమవారం మెఘా జాబ్ మేళా నిర్వహించగా నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు ఉద్యోగాల కల్పన కోసం ధరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కోరుట్ల యువత భవిత కోసం జాబ్‌మేళాకు విచ్చేసిన కంపెనీ ప్రతినిధులందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి జాబ్‌మేళాలో ఇంటర్వ్యూలకు సుమారు 3500 మంది హాజరైనారని, ఇందులో 2000 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇంటర్వ్యూలో ఉద్యోగాలు రాని వారు అధైర్యపడకుండా ఉండాలని, భవిష్యత్‌లో జాబ్‌మేళాతో పాటు, వ్యాపార అవకాశాల కోసం వ్యాపార దిగ్గజాలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువతను వ్యాపార రంగం వైపు కూడా వెళ్లేలా కృషి చేస్తానని, అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం నిరంతరం శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన 675 మంది యువకులకు తక్షణమే జాయినింగ్ లెటర్స్ ఇవ్వగా, మిగితా వారికి తొందరలోనే షార్ట్ లిస్ట్ చేసి కాల్ లెటర్స్ పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఎంపిపి మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, బంగారు కాళ్ల కిశోర్, బిఆర్ఎస్ నాయకులు నల్ల తిరుపతిరెడ్డి, ఎల్లాల దశరథ్‌రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, బాశెట్టి రాజేష్, పీసు తిరుపతిరెడ్డి, కొమిరెడ్డి శ్రీను, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్

**భీమారం,ప్రభాతవార్త :**



కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజల వద్దకే పరిపాలన కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమారం మండలంలోని మోత్కరావుపేట ,రత్నాలపల్లి, రాజలింగంపేట్, గ్రామాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజల నుంచి సమస్యలపై ఆర్జీలు స్వీకరించి పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎనుగు రమేష్‌రెడ్డి, జెడ్పిటిసి హరిచంద్రరావు, మాజీ జెడ్పిటిసి, ఎంపిటిసి నెల్లుట్ల పూర్ణిమప్రభాకర్, పోతాని విజయ, లచ్చునాయక్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మహిళల భద్రత రక్షణకి షీటీమ్స్‌తో మరింత భరోసా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



మహిళలు, విద్యార్థినులు ఆదప సమయంలో జిల్లా షీటీమ్ నెంబర్ 8712670783 ద్వారా పిర్యాదు చేయవచ్చు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం శ్రీచైతన్య స్కూల్, జగిత్యాలలో షీటీం, ఎఎచ్‌టియు టీమ్, ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని, విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీటీమ్‌ను ఏర్పాటు చేసినట్లు షీటీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. షీటీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సాప్ ద్వారా కూడా పిర్యాదుల స్వీకరిస్తారని తెలిపారు. సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీటీం ఫోన్ నెంబర్ 8712670783కి కాల్ చేసిన కానీ, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీటీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సైలు వాలీబాగ్ ఉమెన్ కానిస్టేబుల్ సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు,డ్రైనేజి మరమ్మత్తులు చేయాలి

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీరఘు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తహశీల్ చౌరస్తా నుండి మోచి బజార్, టవర్ వరకు గల రోడ్డు, డ్రైన్, మిషన్ భగీరథ కనెక్షన్లతో ఇబ్బందులు పడుతున్నామని వాటిని మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీరఘు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తహశీల్ చౌరస్తా నుండి మోచీ బజార్, టవర్ వరకు గల రోడ్డు, రోడ్డు మధ్య గల గ్యాపులు, గుంతలతో చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్న దృష్ట్యా గతంలో కూడా ఉన్నతాధికారుల దృష్టికి, కౌన్సిల్ దృష్టికి, తీసుకెళ్లగా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేనందున మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా రోడ్డుకు రెండు వైపులా కూడా డ్రైనేజి 45 సం. క్రితం కట్టిన డ్రైన్‌లు కావడం వల్ల చాలా ఇబ్బందికరంగా మారినాయి. మిషన్ భగీరథ ననుల కొరకు తవ్వి పైపులు మాత్రమే వేసి వాటి కనెక్షన్లు ఇవ్వకుండా దానిపైన ప్యాచ్లు చేయకుండా గత రెండున్నర సంవత్సరాల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చాలా సార్లు ఉన్నతాధికారులు అయిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి కౌన్సిల్ దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లిన ఎటువంటి పనులు చేయకపోవడం వల్ల ప్రజలు, దుకాణాదారులు దుమ్ము, గుంతలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తున్నది కావున మీరైన ప్రజల సమస్యను గుర్తించి వెనువెంటనే పనులు జరిగేటట్లు చూడాలని, మిషన్ భగీరథ పైపులైన్లు వేసిన వాటికి కనెక్షన్లు ఇచ్చే విధంగా వాటిపై వెంటనే ప్యాచ్ వర్కులు చేసే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలందరి పక్షాన నా మనవి చేస్తున్నామన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు వారణాసి మల్లవ్వ తిరుమలయ్య, చదువుల తిరుపతమ్మతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జ్యోతిలక్ష్మణ్ మున్సిపల్ కొన్ని ఇటీవల జరిగిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ రెబల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా అడువాల జ్యోతి నామినేషన్ వేసి విజయం సాధించారు. చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పిస్తానని బిఆర్ఎస్‌పార్టీ మోసం చేసిందని తిరుగుబాటు చేసి చైర్‌పర్సన్‌గా ఎన్నికైన జ్యోతిలక్ష్మణ్‌లు టిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బిఆర్ఎస్ నాయకులు న్యాయ వాది సిరిపురం మహేంధర్, బోజోజి ముఖేష ఖన్నా, ఆడేపు సత్యం, సిరిపురం వెంకటయ్య, తిరుమలయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్‌పార్టీ బడుగు బలహీన వర్గాల అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడు తుందన్నారు. కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ మళ్లీ మేము సొంతింటిలోకి వచ్చామని జీవన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీలో పనిచేసి అనుకోని పరిస్థితుల్లో బిఆర్ఎస్‌లో చేరి కౌన్సిలర్‌గా గెలిచిన ఆ పార్టీ ఎమ్మెల్యే విధానాలు నచ్చక సంతృప్తిగా లేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపిగా జీవన్‌రెడ్డిని కలిసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గెలిపించికుందామని అందరూ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మిశంకర్, గాజంగి, నందయ్య, అనిత, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ములస్తం లలిత, నాయకులు మన్సూర్, గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, చిట్ల అంజన్న, అనుమల్ల చంద్రం, గౌతంరెడ్డి, రఘువీర్‌గౌడ్, సామ్రాట్, బొల్లి శేఖర్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

నాగెలుపు కోసం కృషిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటానని, జీవితకాలం మీ అందరికీ రుణపడి ఉంటానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓఫంక్షన్‌హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి కార్యకర్తలు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ పోటీకాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా ఇప్పటికే నాలుగు అమలు చేశామని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై మరింత విశ్వాసం పెరిగిందన్నారు. బిఆర్ఎస్ అసమర్థత, నియంతృత పాలన కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాబోయే రోజుల్లో నరేంద్రమోడీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని తెలిపారు. బీజేపీ అరాచక పాలనపై కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కార్యకర్తలు, నాయకులు ఘనంగా సన్మానించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ



ముద్దసాని సులోచన ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. అనంతరం మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మీసా సత్యనారాయణ, వాల అంజిరావు, గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, పెంచాల రాజయ్య, మర్రి ఓదెలు, చలిగంటి సంపత్, ఎండి. ఇర్ఫాన్, కొండ్ర సురేష్, కనకం అశోక్, దేవయ్య, ఎడ్ల శ్రీధర్, ఆకుల నర్సింహారావు, రామాంజనేయ, మల్లికార్జున్, శంకర్, ముక్కెర సతీష్, ననుమాల బాబురావు, మండల కర్యాకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పల్లె దవఖాన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్

**భీమారం, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండలం గోవిందరం గ్రామంలో నూతనపల్లి దవఖాన నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి హరిచంద్రరావు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి దేవయ్య, మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఈనెల 15,16వ తేదిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓదెల మండల ఆలయ ఫౌండేషన్ మండల ఇంచార్జీ ఉప్పుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఓదెల ప్రెస్‌క్లబ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.... బసంత్ నగర్ లో నిర్మించబడిన కీర్తిశేషులు పరికిపండ్ల సత్యనారాయణ సంస్మరణ శంకర విజన్ ఉచిత కంటి ఆసుపత్రి నందు ఈనెల 15,16 తేదిలలో పేద ప్రజల సౌకర్యం కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... హైదరాబాద్ లోని శంకర విజన్ కంటి ఆసుపత్రి నుండి ప్రముఖ వైద్యులు ఈ మెగా వైద్య శిబిరానికి వస్తున్నారని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఎక్కువ సంఖ్యలో కంటి రోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుల శ్రీనివాస్, వీరముష్టి రాజ్ కుమార్ తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## ఆధార్ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కు వినత పత్రం



**కాల్వశ్రీరామ్‌పూర్, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేనందున మండల ప్రజలు ఇబ్బందులకు గురికావడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి జూలపల్లిలో ఆధార్ సెంటర్ ఏర్పాటుకై జూలపల్లి కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్దపల్లి, చొప్పదండికి క్యూ లైన్ నిల్చోని నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటేనే జూలపల్లిలో ఆధార్ సెంటర్ ఏర్పాటుకై కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్, దాడి కుమార్, అమరగాని సాయిగౌడ్, మేకల నారాయణ, కుషి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



**కాల్వశ్రీరామ్‌పూర్, ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో సోమవారం రోజున అంగన్వాడి సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, అలాగే ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజనర్సమ్మ, గర్భిణీ స్త్రీ న్యాతరి పల్లవి, బాలింతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం ఇరిగేషన్ ఎస్సీకి వినతి పత్రం అందించిన జెడ్పిటిసి

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



డి83,86 ఎస్సాఎస్సీ కాలువ గుండా హుస్సేన్‌మియావాగులోకి నిరంధించాలని కాల్వశ్రీరాంపూర్ జెడ్పటిసి వంగల తిరుపతిరెడ్డి ఇరిగేషన్ ఎస్సీ సత్యచంద్రప్రసాద్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హుస్సేన్‌మియావాగు లోకి డి 83,86 కాల్వల గుండ నీరు పంపింఇచ చేతికి వచ్చే మొక్కజొన్న వరి పంటలకు కాపాడాలని ఆయన కోరారు. ఈ వాగును నమ్ముకొని వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేశారని వరి పంట తుది దశకు రాగా హుస్సేన్‌మియావాగులో నీటి చుక్క రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని విడుదల చేయాలని ఆయన కోరారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

గ్రామపంచాయితీల కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సిఐటియు అధ్వర్యంలో జిపి కార్మికులు ధర్నా నిర్వంహించారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ నెలల తరబడి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని,కనీస వేతనం అమలు చేయాలని మల్టి పర్పర్స్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు.కార్మికులు వారి కుటుంబాలన పోషించుకోలేక అర్ధికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలిచాలని జీతాలతో ఇంటి పోషణ కార్మికులకు భారంగా మారిందని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. ఉద్యోగ భద్రత పిఎఫ్



ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు అరికట్టాలని వారంతపు సెలువు పండుగ సెలువులు ఇవ్వాలని అన్నారు.డిమాండ్లు పరిష్కరం అయ్యేంత వరకు కార్మికులు దశలవారిగా పోరాటలు కోనసాగిస్తారని అన్నారు. మార్చి 21న చలో హైదరాబాద్ పంచాయితి కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, కృష్ణవేణి,బుర్ర శ్రీనివాస్, మల్లయ్య, రవీందర్ ,నరసయ్య, సురేష్, కార్మికులు తదితరుల పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం బలవంతపూర్ కాశి నగర్ కు చెందిన షేక్ హసీనాబీ (28) సోమవారం రాత్రి పురిటి నొప్పులు రాగా 108 కి స్థానిక ఆశ వర్కర్ కాల్ చేయడంతో వెంటనే హజరైనా అంబులెన్స్ సిబ్బంది జగిత్యాల ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యన నూకపల్లిలో నొప్పులు విపరీతంగా కావడంతో 108 అంబులెన్స్ లోనే మగ శిశువుకి జన్మనిచ్చింది. దీంతో మహిళ శిశువును జగిత్యాల మాత శిశువు కేంద్రానికి తరలించినట్లు, తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు మల్యాల 108 అంబులెన్స్ ఈఎంటి జ్యోతి, పైలట్ అనిల్ కుమార్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించండి



రామగిరి-ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,వాటిని చెల్లించాలని కోరుతూ రామగిరి మండల తాజా,మాజీ సర్పంచులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి వినతి పత్రం అందించారు.గత ఐదు సంవత్సరాలల్లో తాము గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు.ముఖ్యంగా గ్రామాలలో సిమెంటు రోడ్డులు,డ్రైనేజీలు,ప్రకృతి వనాలు,రైతు వేదికలు,వైకుంఠ దామాలు,ట్రాక్టర్ డీజిల్ బిల్లులు,ఇతరాత్ర పనులకు లక్షలాది రూపాయలు వెచ్చించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వీటన్నీటికి సంబంధించిన రాష్ట్ర,కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 16 నెలలుగా పడలేదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం మున్సిపల్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి గృహలక్ష్మిలా ఇంట్లో అన్ని పరిస్థితులను చక్కదిద్దుకుంటూ కుటుంబాన్ని చక్కటి ద్రవలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజకీయంగా అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలని అన్నారు.లింగ వివక్షత లేని సమాజన్ని ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగకు ఏర్పాట్లు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ముస్లీం సోదరులు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసం ఈ నెల 12 నుండి ప్రారంభం అవుతున్న దృష్ట్యా పట్టణంలోని మజీద్‌లు, ఈద్గాల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీద్‌లు, ఈద్గాల వద్ద పిచ్చుమొక్కలు తొలగించాలని, తాగునీరు వసతి, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని, మూత్రశాలలను శుభ్రం చేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు ఎంబి.సాబీర్ అలీ, కౌన్సిలర్లు, నాయకులు రేష్మ పర్వీన్‌రఫీ, లక్ష్మణ్, జహీర్ అలీ, ఉస్మాన్ జావిద్, మొఖిద్, జాకీర్, మన్మన్, జీషాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ : పట్టణ కాంగ్రెస్ పార్టీ ముస్లీం ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ కమీషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైట్లు, నీటిసరఫరా వంటి సౌకర్యాలు కల్పించాలని, రహదారుల వెంట పిచ్చి మొక్కలు తొలగించి ఇబ్బందులు తీర్చాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ షాకీర్, ముస్తాక్ అహ్మద్, మున్ను, అబ్దుల్‌ఖలీం, సోహెల్, సల్మాన్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త



## ప్రజావాణిలో 23 దరఖాస్తుల స్వీకరణ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరం అయ్యేల కృషి చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ గౌతమి అధికారులను అదేశించారు.సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో ప్రజల నుండి 23 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు గౌతమి, ఖీమ్యానాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారి సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. పరిష్కరం కాని దరఖాస్తులకు ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అర్డివోలు రమేష్, రాజేశ్వరి, సిఈవో ఉమారాణి, డిఆర్‌డివో శేషాద్రి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులో ప్రజల ఇక్కట్లు




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హమిలలో భాగంగా గ్యారంటీలలో భాగాంగ 200 యూనిట్ల కరెంటు, సిలిండెర్ 500లకు దరఖాస్తు కోసం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజలు బారులు తీరారు.ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాపాలన కార్యాక్రమం ద్వారా దరఖాస్తులను వార్డు వార్డులో స్వీకరించిన దరఖాస్తులు డ్రాట ఎంట్రి లోపంతో హామిలు అమలు కావడంతో అర్హులకు అందకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో డ్రాట ఎంట్రి చేయడంతో వంద సంఖ్యలో ప్రజలు రావడంతో మున్సిపల్ కార్యాలయంలో కనిస వసతులు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురియ్యారు.వేసవి కాలం ప్రారంభం కావడంతో కార్యాలయంలో త్రాగ నీటి సౌకర్యాలు కల్పించకపోయరని ప్రజలు చర్చింకున్నారు.వచ్చిన వారికి క్యూలైన్ కూడా లేకపోవడంతో ఇబ్బందులకు గురి అయ్యారు.కార్యాలయంలో ప్రజలకు ఇబ్బందుల కల్గుకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలచే అవగాహన

**18 వరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రకృతి,వైపరీత్యాలను,అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడం కోసం ఏర్పాటు చేయబడిన దళం 11 నుండి 18వ తేది వరకు జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో ఎన్‌డిఆర్ఎఫ్ దళం అధికారులు వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రకృతి వైపరీత్యాల వలన నష్టాలు సంభవించకుండా సహాకారం అందించడం,ముందస్తు చర్యలు తీసుకోవడం కోసం అవగాహన కల్పించడానికి జిల్లాలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాజేంద్రకుమార్,ఇన్స్పెక్టర్ నేతృత్వంలో దళం జిల్లాలో పర్యటించి,విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరిస్తారని తెలిపారు. 11న అధికారులతో సమీక్ష,12న ధర్మపురి మండల కేంద్రంలో అవగాహన, 13న జగిత్యాలలో ఎన్‌సిసి విద్యార్థులకు,ఇతర ఆర్గనైజేషన్‌లకు కెపాసిటి బిల్డింగ్ ప్రోగ్రామ్,14న వెల్గటూర్ మండలంలో గోదావరి నదేపరి వాహక ప్రాంతం పరిశీలన,15న నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యువత నుండి పలు అంశములు తెలుసుకోవడం,సూచనలు అందించడం జరుగుతుందన్నారు.16న రాయికల్ మండలంలో కమ్యూనిటీ అవగాహన, 17న బీర్‌పూర్ మండలంలో కమ్యూనిటీ అవగాహన,18న మొక్కల ప్లాంటేషన్,తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు,యువత పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర్,రాంబాబు,ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర కుమార్,జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తప్పిదం.. వృద్ధులకు శాపం

**- పట్టా భూమి మరొకరికి - న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** అధికారుల తప్పిదానికి వృద్ధులు అవస్థలు పడుతున్నారు. తమ పేరిట ఉన్న భూమిని మరొకరికి పట్టా చేయడంతో ఆ వృద్ధ దంపతులు తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన గుమ్మడిదారి పోచయ్యకు చెందిన 421 సర్వే నెంబర్ గల పది గుంటల భూమి ఉంది. కొన్నేళ్లుగా తన అధీనంలోనే ఉంది. అయితే పోచయ్య చెల్లెలు ఇల్లందుల బాలవ్వకు రెండున్నర గుంటల భూమిని గతంలో ఉచింతగా ఇచ్చాడు. కాగా బాలవ్వ కొడుకు ప్రమాదం జరిగిన సందర్భంగా వైద్య ఖర్చుల కోసం పైసల్ లేకపోవడంతో ఈ రెండున్నర గుంటల భూమిని ఇతరులకు విక్రయించేందుకు సిద్ధపడింది. తిరిగి ఆ భూమిని గుమ్మడిదారి పోచయ్యనే ధరకు కొనుగోలు చేశాడు. కాగా మిగితా భూమి మాత్రం సమగ్ర సర్వే జరిగిన సమయంలో పోచయ్య భూమి, అదే గ్రామానికి చెందిన కుమ్మరి రాజయ్య పేరిట బదాలింపు జరిగింది. వృద్ధులు కావడం, పట్టా పాసు పుస్తకాల గురించి అవగహన లేకపోవడంతో కొత్త పాస్ పుస్తకం రాజయ్య పేరిట రావడం,డిజిటల్ సైన్ కూడా జరిగింది. ఈ మధ్య కాలంలో పోచయ్య దంపతుల ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఉన్న భూమిని విక్రయించేందుకు సిద్ధపడగా, తమ భూమి రాజయ్యపేరిట ఉందనీ ఆందోళన పడ్డారు. అయితే రాజయ్య రెండున్నర గుంటల భూమిని తిరిగి ఇల్లందుల బాలవ్వకు విక్రయించి, ఆమె పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. తమ భూమిని ఇతరులకు ఎలా విక్రయించి, రిజిస్ట్రేషన్ చేయిస్తారని ఆ వృద్ధ దంపతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎలగైనా రెవెన్యూ అధికారులు న్యాయం చేసి, తమ భూమి మా పేరిట అయ్యేలా చూడాలని వేడుకుంటున్నారు.

# గృహ జ్యోతి పథకాన్ని అర్హులైన ప్రజలు వినియోగించుకోవాలి

**- విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్హులైన ప్రజలందరూ గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి కాలంలో యుఎస్‌సి నెంబర్ వేసిన తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకం గృహ జ్యోతి అమలవుతుందని, అర్హత కలిగిన మిగిలిన తెల్ల రేషన్ కార్డుదారులు సైతం ప్రస్తుతం ఎంపిడిఓ కార్యాలయంలో గానీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని, గృహ జ్యోతి సబ్సిడీ పొందాలని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, అందరికీ నాణ్యమైన విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌కు తెలియజేయాలని విద్యుత్ వాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంజాయి సరఫరా చేసిన విక్రయించిన కఠిన చర్యలు

**గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు**

**డిఎస్పీ రఘుచందర్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని,అలాంటి యువత డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ పట్టుబడి జగిత్యాల సబ్‌జైల్‌లో ఉన్న వారికి సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి,మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలా వరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా క్రైమ్‌చేసే అవకాశం ఉంది అని అన్నారు.ఏదైనా క్రైమ్‌చేసినట్లయితే ఉద్యోగం రాదని అన్నారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం మంచి మార్గమని అయినా మార్పురాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.గంజాయికి అలవాటు పడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుప్రక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయికి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ కౌన్సిలింగ్ నాగేశ్వర్ ద్వారా గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి,ఆరోగ్య సమస్యల గురించి వారికి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్టిక్ టిఎస్ నాబ్ కో ఆర్డినేటర్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు సబ్ జైలర్ మోగ్లేష్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన**

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల, చెక్కపల్లి, నూకలమర్రి, నమలిగుండు పల్లి, ఫాజుల్ నగర్, వట్టేంలా గ్రామాల్లో మహిళ సమైక్య భవనాలు, సిసి రోడ్లు నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే వేములవాడ రూరల్ పరిధిలో పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడానికి కృషి చేస్తానన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా 10 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ వాణిజ్య సముదాయంపై హైకోర్టు తీర్పు

**- కక్షిదారులకు కేటాయింపులు సక్రమం కాదు**

**- వారి డిపాజిట్లు అర్ధరూపాయి వడ్డీతో చెల్లించాలి**

**- హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపిటిసిలు**

**చొప్పదండి ప్రభాతవార్త:** గత ఆరు సంవత్సరాలుగా వివాదంలో ఉన్న చొప్పదండి మండల ప్రజా పరిషత్ వాణిజ్య సముదాయంపై తెలంగాణ హైకోర్టు తుది తీర్పును ఇచ్చింది. 2016లో చొప్పదండి ఎన్‌టిఆర్ చౌరస్తాలో గల మండల ప్రజా పరిషత్ స్థలంలో వాణిజ్య సముదాయం నిర్మాణం కొరకు అప్పటి పాలక వర్గం నిర్ణయం మేరకు ఆనాటి ఎంపిడిఓ అన్వర్ హుస్సేన్ కొంతమంది వ్యక్తుల వద్ద పదమూడు లక్షల రూపాయలు డిపాజిట్లు సేకరించి వాణిజ్య సముదాయం అద్దెకు ఇస్తామని ప్రతిపాదించారు. డిపాజిట్లు సేకరించిన నాటి నుండి నేటి వరకు పాలక వర్గం ఎలాంటి అగ్రిమెంటు చేయలేదు. తర్వాత వచ్చిన పాలక వర్గంలో ఎంపిటిసి సభ్యులు పక్కన గల షాపుల్లో 2020లో పక్కనే గల షాపుల్లో నెలకు 10000 రూపాయల కిరాయి ఉండగా, 5000 వేల రూపాయిల కిరాయికి అద్దెకు ఎలా ఇస్తారని మండల పరిషత్‌కు అత్యధిక అదాయం వచ్చేలా వేలం ద్వారా దుకణాలు కేటాయించాలని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఎంపిపి దుకాణాలు కోరుతున్న వారి వైపు ఉండగా ఎంపిటిసిలు వేలం ప్రతిపాదికపై కేటాయించాలని మరోవైపు నిలబడ్డారు. దీనిపై గతంలో పెద్ద రాజకీయ దుమారం చలరేగింది. మండల ప్రజా పరిషత్‌కు ఆదాయం వచ్చేలా కొత్తగా వేలం వేసి దుకాణాలు కేటాయించాలని పాలక వర్గం నిర్ణయించడంతో డిపాజిట్ దారులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు తుదితీర్పు వెలవరించగా ఎంపిటిసి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### ప్రజాదనం కాపాడడానికి పోరాటం చేశాము

### ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

గత కొన్ని సంవత్సరాలుగా షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారం కొలిక్కి రాకపోవడం ప్రజాదనం కాపాడడానికే తమ ఎంపిటిసిలమంతా ఏకపక్షంగా పోరాటం చేసినాము. హైకోర్టు తీర్పుతో షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో ప్రజలకు సరియైన న్యాయం దక్కింది. దీనిలో పత్రికలు అందించిన సాకారం మరువలేనిది. ఇప్పుడు హైకోర్టు తీర్పు వల్ల లక్షలాది రూపాయలు అద్దె రావడంతో అదాయం పేరుగుతుందని నా అభిప్రాయం.



# సుప్రీం కోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ పాటించాలి

**- ఎన్నికల బాండ్‌ల వివరాలు ఎలక్షన్ కమిషన్‌కి వెంటనే ఇవ్వాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు వాటిని కొన్న వారి పూర్తి సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6 లోపు ఇవ్వాలని ఎస్బిఐని సుప్రీం కోర్టు ఆదేశించినప్పటికీ ఎస్బిఐ చైర్మన్ కావాలని వివరాలు ఇవ్వకుండా మోడీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. మోడీ అనుకూల ఎస్బీఐ వైఖరిని నిరసిస్తూ వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో పిలుపుమేరకు కరీంనగర్‌లోని ఎస్బిఐ ప్రాంతీయ కార్యాలయం ఎదుట సోమవారం ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఆదేశానుసారం ఎన్నికల బాండ్ల వివరాలు ఎలక్షన్ కమీషన్‌కు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్లను ఎవరు కొనగోలు చేశారు, ఏ రాజకీయ పార్టీకి దానిని విరాళంగా అందజేశారు అనే విషయాలు తెలుసుకోవాలని యావత్తు దేశం ఎదురుచూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, వర్ణవెంట రెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎడ్ల రమేష్ నరేష్ పటేల్, జిల్లా నాయకులు కోనేటి నాగమణి, గజ్జల, శ్రీకాంత్, తిప్పారపు సురేష్, పున్నం రవి, కాంపెల్లి అరవింద్, సాయి, శ్రీకాంత్, చందు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సీఐఎస్ఎఫ్ బలగాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్‌కు విచ్చేసిన సీఐఎస్ఎఫ్ బలగాలతో సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ బైపాస్ వద్ద ప్రారంభమై కోతిరాంపూర్, మైసూర్ బేకరీ, గణేష్ నగర్, అంబేద్కర్ స్టేడియం మీదుగా భగత్ నగర్, పెద్దమ్మ తల్లి గుడి వద్ద ముగిసింది. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీఐఎస్ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్‌స్పెక్టర్‌లు సరిలాల్, రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విప్రో కంపెనీలో సత్తాచాటిన అపూర్వ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అపూర్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ విప్రో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికయిన ఎస్.శ్రీనిధి, వి.సాధ్విక, ఆర్.విధిత, జి.ప్రనవ, పి.మానస, అఫ్సర్ భాను, ఎస్.రేఖ, ఎస్.రవలిక, బి.అభినయ్, జి.సాధ్విక్‌లను కళాశాల యజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా అపూర్వ కళాశాలల చైర్మన్ పి.వేణు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలో ఎంపిక కావడం ఆనందంగా ఉందని, తమ కళాశాలలో జరిగే సెమినార్స్, స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ విద్యార్థుల విజయానికి దోహదపడ్డాయని, ఇంకా ఇలాంటి ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ జరిపి మరింత మంది విద్యార్థులకు ఉద్యోగాలు అందించడంలో కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అపూర్వ కళాశాలల డైరెక్టర్ అనిల్, ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, కె.మనోహర్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.







## సీనియర్ సిటిజెన్స్ తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.రాంబాబు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి.రాంబాబు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్ఛంలు అందించి,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ పిలుపు పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్‌ను, సంఘ ప్రతినిధులను అభినందించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను నిరాదరిస్తున్న వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదర్శ ప్రజా అదనపు కలెక్టర్‌గా ప్రజల మన్ననలు పొందిన పి.రాంబాబు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా రావడంతో జగిత్యాల జిల్లాలో ప్రజలకు చాలా మేలు జరుగుతుందని కొనియాడారు.జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో ఆర్డీవోలు,పరిష్కారం చేసిన వయోధికుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా నెంబర్‌వన్‌గా నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,బొల్లం విజయ్, ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్, వి.ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా,డివిజన్,మండల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో.. అఫిషియల్ బిజినెస్ లిక్కర్ దందా

**- సిండికేట్‌గా మారిన వ్యాపారులు.. 37 అధికార షాపులు... 1500 బెల్ట్‌షాపులు**

**- సిఎం బెల్ట్ షాపుల రద్దు ఆదేశాలు బేకాతర్**

**- చోద్యం చూస్తున్న ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హుజురాబాద్ డివిజన్ పరిధిలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ.. ఎన్నికల కమీషన్ అధికారుల ఆధేశాల మేరకు బ్రాండి షాపుల నిర్వాహణ పనివేళలతో పాటు గ్రామాలలో ఉన్న వందలాది బెల్ట్‌షాపులను ఎన్నికల కమీషన్ భయానికో.. భక్తికో.. స్థానిక అధికార యంత్రాంగం పకడ్బందీగా అమలు చేసారు. రాష్ట్ర ప్రజల పుణ్యామా అని, అదృష్టంగా కాంగ్రెస్ ప్రభుత్వం రావడం.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేద, బడుగు వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత ప్రాణాలను, వారి కుటుంబాలను అన్ని విధాల హరిస్తున్న బెల్ట్‌షాపులను రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు గాలికి వదిలేసారు. దీనికి తోడు రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉండడం.. వారికే బ్రాండి షాపులలో పార్టనర్‌షిప్‌లు ఉండడంతో హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో ప్రభుత్వ పరంగా 37 బ్రాండి షాపులు ఉండగా, ఆ షాపుల ఆధ్వర్యంలో సుమారు 1500 పైచిలుకు బెల్ట్‌షాపులు పగలు, రేయి అనకుండా ఎక్సైజ్ శాఖ పోలీసుల, రాజకీయ పార్టీల నేతల కనుసన్నల్లో యదేచ్ఛంగా నడుస్తున్నాయి. గ్రామాలలో పుట్టగొడుగుల్లా.. రోజుకో బెల్ట్ షాపు పుట్టకస్తుంది. ఈ బెల్ట్‌షాపులలో వయస్సుతో సంబంధం లేకండా 15 సంవత్సరాల యువత మొదలు.. 70 సంవత్సరాల వృద్ధుల వరకు విచ్చలవిడిగా సేవించి వారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటుండంతో వారి వారి కుటుంబాలు లబోదిబోమంటూ రోడ్డున పడుతున్నాయి. డివిజన్ పరిధిలో ఎన్నికలు ముగియగానే బ్రాండి షాపుల యాజమాన్యాలు సిండికేట్‌గా మారి, అఫిషియల్ బిజినెస్‌గా లిక్కర్ దందాను ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారు. డివిజన్‌లోని సుమారు 150 గ్రామాలలో వందల సంఖ్యలో బెల్ట్‌షాపులు యదేచ్ఛంగా అధికారుల అండదండలతో నడుస్తున్నాయంటూ కూలీ, నాలీ చేసుకుని జీవించే ప్రజలు గగ్గొలు పెడుతున్నారు. లైసెన్స్‌డ్ బ్రాండి షాపులలో రిటైల్ కౌంటర్‌తో పాటు మరో అదనపు కౌంటర్ ఏర్పాటు చేసుకుని, బెల్ట్‌షాపుల దందా నిర్వహించే వారికి క్వాటర్ సీసాకు 10రూపాయలు, ఆఫ్ సీసాకు 20, ఫుల్ బాటిల్‌కు 50, బీర్‌కు 15 రూపాయలు అధికంగా ధరలు పెంచి, బెల్ట్‌షాపులకు విక్రయిస్తుండగా, బెల్ట్ షాపుల యాజమానులు గ్రామాలలో అదనంగా బాటిల్‌కు 20రూపాయలు పెంచి నిట్టనిలువున మందుబాబులను దోచుకుంటుండడంతో లబోదిబో అని వారుమొరపెట్టుకుంటున్నారు. హుజురాబాద్ డివిజన్‌లో 37 బ్రాండీ షాపులు, ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లో నడుస్తూ వచ్చాయి. హుజురాబాద్ డివిజన్‌లో ఏడు మండలాల బ్రాండి షాపుల యజమానులు, గడిచిన 15రోజులలో మూడు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని, సిండికేట్‌గా మారి, యద్దేచ్ఛంగా గ్రామాలలో బెల్ట్ షాపుల అమ్మకాలు మందుబాబులకు అధిక ధరలకు విక్రయించాలని రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో వ్యూహాత్మకంగా రెండో కంటికి తెలియకుండా గ్రామాలలో నిల్వలు ఏర్పాటు చేసుకుని, విక్రయాలు జరపాలని తీర్మాణం చేసుకున్నట్లు పలువురు మద్యం ప్రియులు ప్రభాతవార్తకు తెలిపారు. రిటైల్ అమ్మకాలకు ఎంఆర్‌పి ధరల కంటే షాపులో కొనుగోలు ధరలకు అందించాలని, బెల్ట్‌షాపులకు అధిక లాభాలనిచ్చే మద్యం బ్రాండ్‌లను ఓసి, ఐబి, తెలంగాణ చీఫ్ లిక్కర్, హార్ట్‌బీర్లు మాత్రమే అందజేయాలని సిండికేట్‌గా మారిన వ్యాపారులు తీర్మాణం చేసుకున్నట్లు తెలిసింది. నల్లగొండ జిల్లాను ఇక్కడ అధికారులు ఆదర్శంగా తీసుకోవాలి.. నల్లగొండ జిల్లాలో శాసనసభ్యునిగా ఎన్నికైన కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన నియోజవర్గంతో పాటు తన జిల్లాలోని ప్రజల ప్రాణాలు తనకు ముఖ్యమని, ముఖ్యంగా యువతరం బెల్ట్‌షాపుల వల్ల అందుబాటులో ఉండడంతో మద్యానికి బానిసలై.. వారి ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారని,





మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల వందలాది యువత రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే కబర్దార్.. మంచిగుండదు అంటూ... దీనికి ఎక్సైజ్ పోలీస్ అధికారులే, సివిల్ పోలీసులు బాధ్యత వహించాలంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన హెచ్చరికలతో ఆ జిల్లాలో బెల్ట్‌షాపులు మూతపడి, సత్ఫలితాలనిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రాణాలను తన కుటుంబ సభ్యుల ప్రాణాలుగా భావించి, బెల్ట్‌షాపుల అంతానికి కంకణం కట్టుకున్న రాజగోపాల్‌రెడ్డిని కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని 13మంది శాసనసభ్యులు, ఇద్దరు పార్లమెంట్ సభ్యులు అలాంటి నిర్ణయం తీసుకోవాలని హుజురాబాద్ డివిజన్‌లోని మందుబాబులు చేతులెత్తి విన్నవిస్తున్నారు. హుజురాబాద్ డివిజన్‌లో బెల్ట్‌షాపులు మూసివేయకపోతే.. నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని, హైద్రాబాద్ ప్రజాధర్బార్‌లో బ్రాండి షాపులు నిర్వహించే అధికారులు రాజకీయ పార్టీల నాయకులకు ఉన్న సంబంధాలపై ఆధారాల యుక్తంగా ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తామని మందుబాబులు బాహటంగా తెగేసి చెబుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బెల్ట్‌షాపుల వల్ల ఆరోగ్యాలు చిల్లులు పడి, అసువులు బాసే మందుబాబుల కుటుంబాలు ఎవరు రోడ్డున పడ్డ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు 24 సంవత్సరాలు ప్రజల అండదండలతో ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా పదువులు అనుభవించిన ఈటల రాజేందర్‌లు పూర్తి బాధ్యతలు వహించవల్సి ఉంటుందని రోడ్డున పడ్డ మందుబాబుల కుటుంబాలు హెచ్చరిస్తున్నాయి.

# హుజూరాబాద్ వార్త



# సాగునీరు అందించాలని ఆందోళన చేపట్టిన రైతన్నలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

వందల ఎకరాల్లో కష్టించి సాగు చేసిన పంట పొలాలు నోటికొచ్చే దశలో ఎండిపోతున్నాయని కడుపు మండిన రైతన్నలు రోడ్డెక్కి రాస్తారోకో చేసిన ఘటన సోమవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో చోటుచేసుకుంది. కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో హన్మకొండ - పరకాల ప్రధాన రహదారిపై సాగునీటి కోసం రైతులు ఆందోళన చేసి ధర్నా రాస్తారోకో చేపట్టి రోడ్డుపై వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, సుదనపల్లి, మాదన్నపేట, గునిపర్తి గ్రామాల ప్రజలకు వందల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోతున్నాయని, సాగు నీరు అందడం లేదని రైతులు రోడ్డెక్కి అందోళనకు దిగారు. గుండ్లసింగారం వద్ద ఉన్న గేటు మూసివేస్తే డిపిఎం 24 ద్వారా సాగునీరు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబుకి చాలాసార్లు మొరపెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎప్పుడూ ఇలా జరగలేదని, ప్రజా ప్రభుత్వంలో ఇలా ఎందుకు జరుగుతు ందని ప్రశ్నించారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కదిలేది లేదని భీష్మించు కూర్చున్నారు. గుండ్ల సింగారం వద్ద గేట్ మూసివేసి సాగునీరు అందించి పంట పొలాలను రక్షించాలని, స్పందించని యెడల రైతుకు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీ ఎత్తున నిలిచిపోగా రవాణా స్తంభించింది. దీంతో



ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బంది పడ్డారు. సమాచారం అందిన ఇరిగేషన్ ఏఈఈ బి రాకేష్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడుతూ... సమస్య స్థలాల వద్దకు వెళ్ళి పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించుకున్నారు.

# కళశాలలోకి దూసుకెళ్లిన డిసిఎం వ్యాన్

## తృటిలో తప్పిన ప్రమాదం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సోమవారం సాయంత్రం తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన ఎపి39యు3567 నెంబర్ గల డిసిఎం వ్యాన్ గుజరాత్ నుండి దానిమ్మ పండ్ల లోడ్‌తో విజయవాడకు బయలదేరి వస్తుండగా హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కళాశాల గేటుతో ఆనుకోని ఉన్న గోడకు ఢీకొట్టి ఆగింది. గేటు ఎదుట రాచపల్లి శ్రీ చరన్



అనే వ్యక్తి స్కూటీ పెట్టి కళాశాల లోపల ఉండగా కళాశాల బోర్డును, గేటును, ప్రహారీగోడను ధ్వంసం చేసుకుంటూ కొద్ది దూరం వెళ్లి వ్యాన్ ఆగింది. ఆ సమయంలో గేటు వద్ద గానీ, రోడ్డుపై గానీ ఎవరైన ఉంటే వారి భారీ ప్రాణానష్టం జరిగేదని, స్థానికులు తెలిపారు. తణుకుకు చెందిన కృష్ణ అనే డ్రైవర్ మధ్యాహ్నం భోజనం చేసి వ్యాన్‌లో పడుకోగా, క్లీనర్ పాలకొల్లుకు చెందిన శివ వ్యానును నడుపుతున్నట్టు వారు తెలిపారు. అయితే క్లీనర్‌కు పెద్దగా డ్రైవింగ్ రాకపోవడంతో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పది మీటర్ల దూరం గోడను ధ్వంసం చేసి వాహనం దూసుకెళ్లి ఆగింది. కళాశాల అధ్యాపకులు అక్కడికి చేరుకుని ప్రిన్సిపల్ నిర్మలకు సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పెద్ద ఎత్తున ఆస్తినష్ట కలిగించారని విచారణ జరిపి నష్టపరిహారం ఇప్పించాలని కళాశాల ప్రిన్సిపల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజురాబాద్ సిఐ రమేష్ తెలిపారు. అనుభవం లేని వారికి వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఇస్తే ఆస్తినష్టమే కాకుండా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని పోలీసులు తెలిపారు.

# పాడి రైతులకు పశువుల మేత పై అవాగాహన సదస్సు



**కమలాపూర్, ప్రభాత వార్త:**

పాడి రైతులకు పశువుల మేత పై అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం అవగాహన కల్పించారు. కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో ఎస్ఆర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు పశువుల మేత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. సంవత్సరం పొడవునా పశువులకు మేత దొరకక అధిక ఖర్చును పాడి రైతులు భరించాల్సి వస్తుందని, పశువుల మేత నిల్వ చేసి అధిక పోషకాలు జోడించే ప్రక్రియను వివరించారు. శైలజ ప్రక్రియ ద్వారా నిల్వ చేసిన మేతలో కూడా పచ్చి మేతలో ఉండే రుచి వాసన కలిగి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఎస్ఆర్ యూనివర్సిటి స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు శ్రీవిద్య, శృతి, లిఖిత, మనిషా, అక్షయ, శ్రీ కావ్య, వందన, సుష్మ, శివానీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జీ తహశీల్దార్ గా డిప్యూటి తహశీల్దార్

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల ఇంచార్జీ తహశీల్దార్ గా అదే మండల డిప్యూటి తహశీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన తిరుమల రావు అవినీతి, అక్రమాలతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వలన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇటీవల సస్పెండ్ చేశారు. తిరిగి తహశీల్దార్ ను ఏర్పాటు చేసే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో నాకు కలెక్టర్ బాధ్యతలు అప్పగించినట్లు డిప్యూటి తహశీల్దార్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పిడిఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ అన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి బయట వ్యక్తులు లోపలికి రావడానికి అనేక రకాల సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రహారీ గోడ నిర్మించిన డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థులు కు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పిడిఎస్‌యు నాయకులు ఓజ్జ శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చేయాలి



**కమలాపూర్, ప్రభాత వార్త:**

విద్యుత్ తీగలు తెగిపడడం వల్ల పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్థులు సోమవారం విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు తుప్పుపట్టడంతో కాలం చెల్లిపోయాయని, విద్యుత్ తీగలు తెగడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికి శాశ్వత పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం కూడా విద్యుత్ తీగలు తెగి కట్టెలపై పడడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని స్థానికంగా ఉన్నవారు ఇబ్బందులు పడినట్లు గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్నపాటి గాలి వానలకు తెగిపడితే ఏం జరుగుతుందో అని భయాందోళనలకు గురవుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామసభలో కూడా వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కాలం చెల్లిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

## జమ్మికుంట నుండి వారణాసి(కాశీ) ప్రతిరోజు ట్రైన్ సౌకర్యం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



కరీంనగర్ పార్లమెంట్ పరిధీలోని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ ఈనెల 13న బుధవారం నుండి నెరవేరనుందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు. ప్రధానమంత్రి మోడీ, రైల్వే మంత్రి అశ్వినిదత్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కృషి ఫలితంగా మనం కాజీపేట గాని రామగుండం గాని వెళ్ళే పని లేకుండా నేరుగా జమ్మికుంట లోనే ప్రతిరోజు ఉదయం 11.30 గంటల నుండి ట్రైన్ నెంబర్ 12791 అప్, 12792 డౌన్ ద్వారా వారణాసికి వెళ్ళవచ్చునని, తిరిగి ప్రతిరోజు సాయంత్రం 5.30 గంటలకి జమ్మికుంటకు చేరుకోవచ్చునని, అదే విధంగా అదే ట్రైన్ లో జమ్మికుంట నుండి సికింద్రాబాద్ కి వెళ్ళవచ్చునని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి రిజర్వేషన్ గాని, జనరల్ టికెట్స్ గాని కొనుగోలు చేసి ప్రయాణించాలని ఆయన ప్రయాణికులను కోరారు.

# మహాలక్ష్మి పథకం రాకుంటే కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటారు

–100 కోట్ల టియుఎఫ్ఐడిసి పథకం కెటిఆర్ జీవో ఇచ్చారు

– అబద్ధపు ప్రచారాలు ఆపి అభివృద్ధి చేయండి

– విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెల్లడి



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కృషి చేస్తున్నానని చెప్పడాన్ని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అభ్యంతరం తెలిపారు. ఒక ప్రాంత అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మారినప్పటికి ప్రగతి పనులు నిరంతరం కొనసాగుతాయని గమనించాలని ఆయన సూచించారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు ఆసక్తికరమైన అంశాలను లేవనెత్తారు. ఈ వంద కోట్ల రూపాయలు టియుఎఫ్ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పథకం కింద 26.09.2023 రోజున 50 కోట్ల రూపాయలు, 17.08.2023 తేదీన 50 కోట్ల రూపాయల నిధులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కెటిఆర్ కేటాయించి జీవోను కూడా ఇప్పించారని ఆయన వివరించారు. వీటికి సంబంధించిన నిర్మాణం పనులతోపాటు జీవో కూడా జారీ చేయించామని, టెండర్ ప్రక్రియ కూడా కొనసాగుతున్న క్రమంలో ఎన్నికల కోడ్ రావడం వల్ల పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని అన్నారు. అలాగే మరో 54 కోట్ల రూపాయలు డిఎంఎఫ్టి నిధులను 54.10 కోట్ల రూపాయలను 26.08.2023 రోజున గత ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రామగుండంకు అభివృద్ధి పనుల కోసం కేటాయించినట్లు జీవో ఉత్తర్వులు వెలువడ్డాయని ఆయన తెలిపారు. వాస్తవాలు ఈ రకంగా ఉండగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ప్రతి నెల చెల్లించకపోతే రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రచారానికి రాకుండా మహిళలు అడ్డుకుంటారని చందర్ అన్నారు. న్యాయమైన హామీలను అమలు చేయాలని పోరాటం చేసే మహిళల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ మహిళల పోరాటాలకు మద్దతు ఇస్తుందని చందర్ తెలిపారు. అలాగే తిలక్ నగర్ ప్రాంతంలో మూసివేయబడిన సింగరేణి ప్రైమరీ స్కూల్ ఆవరణలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని 2019లోనే తాను ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా, 20.02.2022 తేదీన సింగరేణి సిఅండ్ఎండి కార్యాలయం నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించాలని తమకు ఉత్తర్వులు అందినట్లు చందర్ ఆయన పత్రాలను చూపించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను తామే చేస్తున్నట్లు చెప్పడాన్ని ఆయన వ్యతిరేకించారు. రామగుండం నియోజక వర్గంలో దందాలు అన్ని నడుస్తున్నాయని, పోచమ్మ గుడి పేరుతో మట్టి మాఫియా కూడా నిర్వహిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. సమ్మక్క జాతర గురించి కూడా రంగు రంగుల ప్రచారం చేస్తున్నారని, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గత రెండు పర్యాయాలు వేలాది లారీల మట్టి పోయించి సిసి రోడ్లు కూడా నిర్మించినట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

### బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఎంపిక పట్ల హర్షం...

బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి అభ్యర్థిగా మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమకారున్ని ప్రకటించడాన్ని బిఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. కొప్పుల ఈశ్వర్ లాంటి సీనియర్ నాయకున్ని గెలిపించుకోవడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ రోజు కరీంనగర్‌లో కెసిఆర్ బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలనిఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, ఎన్.మురళీధర్, గోపు అయిలయ్య, పెంట రాజేష్, తోడేటి శంకర్, ముదాం శ్రీను, అచ్చ వేణు, కేజీ పాషా, మాదాసు రాంమ్మూర్తి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## నేడు ఉచిత వైద్య శిబిరం

ఎల్లారెడ్డి పేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ పంచాయతీ వద్ద నేడు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి వెలుగులో చూసినప్పుడు ఆపరేషన్ అవసరం ఉంది అనే వారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందని వారు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 14న గురువారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్జీ 2 ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఏర్పాట్లపై సోమవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ మహిళలతో సమావేశం నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి మహిళా దినోత్సవ ఖ్యాతిని పెంపొందించే విధంగా మహిళలు సంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు మొదలైన కార్యక్రమాలు, మహిళా ఉద్యోగులకు, ఏరియాలోని అన్ని కాలనీల మహిళలకు ఆటల పోటీలు, విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, సేవ కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 14న గురువారం కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, సేవ కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు పాల్గొన్నారు.



## ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో పెరిగిన సైబర్ మోసాలు

సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్‌బిఐ బ్యాంక్ జ్యోతి నగర్ ఎన్టీపీసీలో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరోటీ ఇన్‌స్పెక్టర్ జూపాక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, లోన్ యాప్‌లు, ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్‌ల గురించి, సైబర్ క్రైమ్ వెబ్ సైట్, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేసేందుకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్‌లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుల్స్ డి.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గృహ జ్యోతి పథకం నిరుపేదలకు వరం

చందుర్తి, ప్రభాతవార్త. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం నిరుపేదలకు వరం లాంటిదని రామారావుపల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది బీరయ్య అన్నారు. సోమవారం గ్రామంలో గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీరో బిల్లు అందుకున్న మహిళలు గ్రామంలో సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏగోళం కృష్ణస్వామి, పెద్దిగారి తిరుపతి, పెద్దిగారి మోహన్, ఆది కిషన్, బుట్టం సుధాకర్, నల్ల నర్సింహ రెడ్డి, నల్ల ఆనంద రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, రామారావు, ఆది శ్రీను, ఏగోళం అంజయ్య, వరికెల గంగయ్య, వరికెల జ్యోతి, అమృత, యాదవ్వ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన శ్రీరాముల నారాయణ, బీరెల్లి గంగమ్మ, మల్యాల గ్రామానికి చెందిన అనపర్తి శంకరయ్యలు ఇటీవల మృత్యువాత పడగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు మల్లారపు రాజయ్య, బండారి శేఖర్, ఇందూరి రాజిరెడ్డి, సంటి ప్రసాద్ తదితరులున్నారు.



# అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అర్చకుల నిరసన

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని శివకేశవ స్వామి ఆలయ పరంపర అనువంశిక అర్చకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొందరి తీరుపై అర్చకులు వారి కుటుంబ సభ్యులు ఆలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనుచిత వ్యఖ్యలు చేసిన హరిహరులు తగిన బుద్ధిని ప్రసాదించాలని శివకేశవులకు అభిషేకం చేసి స్వామివార్లకు వినతి పత్రం అందజేశారు. అర్చకనింద భగవత్‌నిందకంటే ప్రమాదకరమెనదని వైదిక దర్శం చెబుతుందని ధర్మమార్గంలో అర్చకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 1100 ఏళ్లుగా చొప్పదండి శివ కేశవ ఆలయంలో జనగామ, సింహచలం వంశస్తులు ఆలయ అర్చన పరంపరంగా చేస్తున్నారని అన్నారు. శివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సమయంలో ఆలయ జాతర ఉత్సవాలు నిర్వహణ కమిటి అభివృద్ధి కమిటి సమావేశం గత ఆదివారం నిర్వహించారని అందులోని కొంతమంది అర్చకులపై అనుచిత వ్యాఖ్యలు చేసారని అన్నారు. అర్చకులు దొంగలని ఒకరు వ్యాఖ్యనించినట్లు వారు తెలిపారు. ఎవరు కూడా దానిని ఖండించలేదని ఆలయ అనువంశిక అర్చకులు వందల ఏళ్ల నుండి స్వామి వారి సేవలో తరిస్తున్నారని తెలిపారు. నింద వేసిన వారు భగవత్ సన్నిధిలో బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమానికి చొప్పదండి బ్రాహ్మణ అర్చక సంఘంతో పాటు ముదిరాజ్ పల్లకి సేవా కమిటి నాయిబ్రహ్మణ, రజక సేవాకమిటి లు మద్దతు పలికాయి. ఈ సందర్భంగా న్యాయపోరాటానికైనా వేనుకడబోమని అన్నారు. మరో రెండు రోజుల్లో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తారని అర్చకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో శివాలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, కేశవాలయ అర్చకులు సింహచలం ప్రభాకరాచార్యులు, జిల్లా దూపదీప నైవేద్య అర్చక సంఘం అద్యక్షులు నాగరాజు, సంపత్, జనగామ రాఘవులు, సింహచలం మురళీధర స్వామి, సింహచలం జగన్‌మోహన స్వామి, హరీన్, సింహచలం రాము, సింహచలం కన్నయ్య, బలిజ మల్లికార్జున్, అర్చక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో సిద్దార్థ విద్యార్థుల ప్రత్యేక పూజలు

- ఆద్యాత్మిక చింతన అలవర్చుకుంటే విద్యలో రాణించవచ్చు
- సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్, చొప్పదండి పట్టణాలల్లోని సిద్దార్థ విద్యా సంస్థలు 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి విద్యాసంస్థల ఉపాధ్యాయులు విద్యార్థులు జ్ఞాన సరస్వతి, లక్ష్మీదేవి, లలితాదేవి, పంచముఖ ఆంజనేయస్వామి, వినాయకుడు, మానసదేవి దర్శనం చేసుకుని అనంతరం జ్ఞాన సరస్వతి మండపంలో సుమారు 500 లకు పైగా విద్యార్థులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీబాష్యం నవ్యకుమార్‌లు విద్యార్థులకు అర్చన చేసి అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల అదినేత సమర్పించిన పుష్పాలను అమ్మవార్లకు అలంకరణ చేశారు. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డిని ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతి విద్యార్థిని శ్రీపాల్ రెడ్డి ఆలయ అర్చకులు అక్షింతలతో ఆశీర్వదించి విద్యరంగంలో మంచి మార్కులు సాధించాలని దీవించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అద్యాత్మిక చింతన అలవర్చుకుంటే విద్యారంగంలో ముందుకు వెళ్లవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థికి భక్తి ఉండాలని అన్నారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించి విద్యార్థులకు ఆశీర్వచనాలను అందజేయడం సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రతియేటా తమ పాఠశాల విద్యార్థులను అమ్మవారి దర్శనానికి తీసుకుని వస్తామని తెలిపారు. అనంతరం ఆలయంలో ఉన్న గోమాతకు ఆయన సేవలను అందించారు. గోమత ఆశీర్వచనాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణి

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సందీప్ మెడికల్ జనరల్ స్టోర్ యాజమాన్యం కొల్లూరి రమాదేవి ఆంజనేయులు దంపతులు బాటసారులకు మజ్జిగ పంపిణి చేశారు. రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న కొద్ది బాటసారులు ప్రయాణీకులు ఇబ్బందులకు గురౌతున్నారని సామాజిక సేవా దృక్పథంతో బాటసారులకు మజ్జిగ పంపిణి చేశారు. ఎండలు ముదురుతుండడంతో పలువురు సామాజిక సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దూస రాము,



తోడుపునూరి సందీప్, కొల్లూరి రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
- ఎమ్మెల్యే సతీమణికి కళాకారుల సమైక్య ఆద్వర్యంలో ఘన సన్మానం

**శంకరపట్నం, ప్రభాత వార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మహిళలను కొనియాడారు. సోమవారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ సాంస్కృతిక సంస్థ కళాకారుల సమైక్య కరీంనగర్ జిల్లా శాఖ 36వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మొలంగూర్ గ్రామ శివారులో శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ మహిళా దినోత్సవాల్లో భాగంగా



మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధ ను సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే సతీమణిని మహిళలను శాలువాలతో పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ, సతీమణి డాక్టర్ అనురాధలు మాట్లాడుతూ... ప్రపంచానికే స్త్రీ లేనిదే జననం లేదని, ప్రపంచ దేశాల్లో మాతృమూర్తుల సేవలను వెలకట్టలేనివని మహిళామూర్తుల సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి అనురాధ డప్పుకళాకారులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని డప్పులు కొట్టుకుంటూ వారు పడే బాధను చూసి కాళ్ళు, కళ్ళ సక్రమంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, వారికి బూట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, కళాకారుల సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ, కొమురయ్య, కళాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



### మృతుని కుటుంబానికి ఆరెల్లి చంద్రశేఖర్ ఆర్థిక చేయూత



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని 12వ వార్డు పరిధిలో అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రిందట బత్తిని శ్రీనివాస్ మృతిచెందగా ఆ కుటుంబానికి మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఐదువేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. బత్తిని సంపత్ గౌడ్ 2000 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం ఉపాధ్యాక్షులు గుర్రం సాయి, గౌరవ అద్యక్షులు పూదరి మధు, బొడిగెవెంకటేష్ గౌడ్, బొడిగె శ్రీనివాస్ గౌడ్, జాగిరి శ్రీనివాస్ గౌడ్, జాగిరి సాయి గణేష్, బూర్ల శ్రీనివాస్, రాయి మల్లేశం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాల తనికి



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తనికి చేశారు. ఈసందర్భంగా డీలర్ వద్ద ఉన్న ఎరువుల స్టాకు ఈ పోస్, ఫిజికల్ స్టాక్ తదితర అంశాలను తనికి చేసి రికార్డులను పరిశీలించారు. భౌతికంగా ఉన్న నిలువలను ఈ పోస్ నిలువలను పరిశీలించారు. తప్పకుండా రిజిష్టర్‌లను మెయింటెన్ చేయాలని సూచించారు. నకిలీ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన సరస్వతి స్టూడెంట్

**రామడుగు ప్రభాతవార్త:** 45వ స్టేట్ లెవల్ హ్యాండ్‌బాల్ పోటీల్లో మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్‌మీడియం స్టూడెంట్ దైవాల ప్రణీష్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 10 వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జట్టు తరుపున



పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థి ప్రణీష్, కోచ్ సాయికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన జడ్పిటిసి మంజూల



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా, జడ్పిటిసి పుర్మాని మంజూల భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పుర్మాని మంజూల మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ మంచి జరుగుతు ందని పేర్కొన్నారు. ఓపెన్ జిమ్‌ను గ్రామస్తులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, చుక్క రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, మిరల శ్రీనివాస్ యాదవ్, హారిక రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సందవేణి అంజయ్య, ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్, బోటుకు రాజేశం, మాజీ సర్పంచ్ కోయల ఎల్లవ్వ నాంపల్లి, మాజీ ఉప సర్పంచ్ క్యారం నాగరాజు, వార్డు మెంబర్లు పెంటల కనకయ్య, మల్లారెడ్డి, బైరి వెంక రెడ్డి, సర్వయ్య, శ్రీనివాస్ రెడ్డి, అంచ భాస్కర్ రెడ్డి, భూమయ్య, సాయి రెడ్డి, భాను, ముత్తయ్య, సంజీవ్, నాగరాజు, అనిల్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నలింగాపూర్‌లో అంగన్‌వాడీ ప్రహారీ గోడ నిర్మాణానికి భూమి పూజ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి అంగన్‌వాడీ భవన ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా, జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పల్లెలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,ఎంపిటిసి బైరినేని రాము, ఫ్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ గౌడ్, నియోజక వర్గ అధ్యక్షులు చుక్క శేఖర్, మహిళా మండల అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, శ్రీరాముల వెంకటేష్, అనిల్, శ్రీను, ఎల్లయ్య, మాధవ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులున్నారు.



## సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



ముస్తాబాద్, ప్రభాతవార్త:

ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్ర పటానికి జడ్పిటిసి గుండం నర్సయ్య, పార్టీ నేతలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను, కార్మిక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకొని 21శాతం ఫిట్ మెంట్ పెంచిందని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొండం రాజిరెడ్డి, మిర్యాల్కార్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సారగొండ రాంరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఎస్సీ సెల్ బిసి సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శ్రీల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎదునూరి భాను చందర్, మద్దికుంట, మొర్రాయిపల్లె, చీకోడ్, కొండాపూర్, గూడెం, పోతుగల్, గన్నెవారి పల్లె, సేవాలాల్ తండా, తెర్లు మద్ది, బాదనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండయ్య కుమార్, రమేష్, రాజు, బాలయ్య, రాజు, మల్లేష్, మున్నా నాయక్, శ్రీకాంత్, రంజిత్, మాజీ సర్పంచ్ ఒరగంటి తిరుపతి, సీనియర్ నాయకులు దీటి నర్సింలు, సత్యం గౌడ్, దశరథం, మహేందర్, చిట్నేని అంజన్ రావు, కలకొండ కిషన్ రావు, కనమేని శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజనర్సు, తోట ధర్మేందర్, మల్లేశం, శ్రీనివాస్ గౌడ్, సద్ది మధుసూదన్ రెడ్డి, నవీన్ గౌడ్, కొట్టూరి నవీన్, సాయి, కొండయ్య, ముక్క నర్సయ్య, కిషన్, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, బొప్ప విష్ణు, చందు, రమణ, వారితోపాటు బస్ డ్రైవర్స్, కండక్టర్లు తదితరులున్నారు.

## స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్టార్ 3 డిస్పెనర్సరీ యైటింక్లయిన్‌కాలనీలో సింగరేణి హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సింగరేణి వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు నిర్వహించడం వల్ల వారికి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి జబ్బులను అనుగుణంగా వైద్య సహాయం అందించడానికి ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని వైద్యులు తెలిపారు. 50 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రక్త పరీక్షలు, కంటి పరీక్ష, హైట్, వెయిట్ మొదలైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డాక్టర్ పద్మ, హెల్ ఇన్‌స్పెక్టర్ రామకోటి, ప్యార మెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెండు కొలువులు సాధించిన గాయత్రి విద్యానికేతన్ టీచర్ శైలజ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో గత 10 సంవత్సరాలుగా ఫిజిక్స్ టీచర్‌గా పని చేస్తున్న గూడ శైలజ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల టీచర్ల పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 21వ ర్యాంక్ సాధించి, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (ఫిజికల్ సైన్స్) ఉద్యోగాన్ని, రాష్ట్ర స్థాయి 43వ ర్యాంక్ సాధించి గురుకుల జూనియర్ లెక్చరర్ (ఫిజిక్స్) ఉద్యోగాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ శైలజను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో పని చేస్తూ ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అనేది గొప్ప విషయమని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా విజయం మన సొంతం అవుతుందని తెలపడానికి శైలజ సాధించిన ఈ ఉద్యోగాలే నిదర్శమని, శైలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, సహచర ఉపాధ్యాయులు రజీయుద్దీన్, నవీన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.







## కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

– వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు



వేములవాడ, ప్రభాతవార్త.

నేడు కరీంనగర్‌లో నిర్వహించే కెసిఆర్ సభకు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వేములవాడలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర బహిరంగ సభ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ మైదానంలో సాయంత్రం 4గంటలకు ఉన్నందున నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నిక తెలంగాణ బలం... బలగం చూపే సమయం ఆసన్నమైందని, ఢిల్లీలో తమ గలం వినిపించాలంటే... పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కరీంనగర్ బహిరంగ సభకు ప్రతి మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ కరీంనగర్ మేయర్ రవీందర్ సింగ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, కౌన్సెలర్లు, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## వడ్లకు బోనస్ ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్‌ను రైతులకు తొందరగా ఇవ్వాలని తహశీల్దార్ వెంకట లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్, జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులు పండిస్తున్న క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్‌ను వెంటనే అమలు చేయాలని అన్నారు. అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎప్పుడూ లేని విధంగా ట్యాంకర్లతో వరి పొలానికి నీళ్లు పోసే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున త్వరలో జరిగే క్యాబినేట్ బేటీలో బోనస్‌పై నిర్ణయం తీసుకొని జీవో విడుదల చేయాలని కోరారు. అలాగే తక్షణమే రైతు రుణ మాఫీని కూడా ప్రకటించాలని అన్నారు. ఈ రెండు హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇమ్మనేని అమర్ రావు, నల్లగొండ ప్రవీణ్ గౌడ్, పూర్ణ చందర్, చెన్నమనేని రాజేశ్వర్ రావు, రాజు గౌడ్, అంజయ్య, సాయిరాం, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామి ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేష్



మంథని రూరల్ - ప్రభాతవార్త

ఉపాధిహామి ప్రదేశాల్లో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో ఉపాధిహామి పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలతో మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నప్పటికి ఇక్కడ పని ప్రదేశంలో అధికారులు టెంటు ఏర్పాటు చేయలేదని మంచినీటి సౌకర్యం మెడికల్ కిట్టు అందుబాటులో లేవని అన్నారు. కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వాలని కూలీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కూలీలకు కేటాయించే కొలతలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకానికి నిదులను తగ్గించి పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. రోజుకూలీ రూ. 600 ఇచ్చి పనిదినాలను 200రోజులకు పెంచాలన్నారు. కూలీలకు ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సమ్మయ్య, ఎనగందుల రవి, ఇసంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసంపల్లికి టికెట్ కేటాయిస్తే ప్రచారానికి సిద్దం

### - సోషల్‌మీడియాలో చిన్న సినిమాల నటీనటులు


మంథని - ప్రభాతవార్త

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుండి చిన్న చిత్రాల నిర్మాత పారిశ్రామిక వేత్త ఆసంపల్లి శ్రీనివాస్‌కు టికెట్ కేటాయిస్తే తామంతా క్షేత్రస్థాయిలో ప్రచారం చేసి గెలిపించుకుంటామని చిన్న సినిమాల నటీనటులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు కొంతమంది నటీనటులు ఆసంపల్లి శ్రీనివాస్ గురించి వివరిస్తూ అతనికి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు నుండి టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వీడియోల ద్వార విజ్ఞప్తి చేస్తున్నారు. సినీ నటులు సోషల్ మీడియా ద్వార ఆసంపల్లి శ్రీనివాస్‌కు టికెట్ కోసం ప్రచారం చేయయటంతో



అధిష్టానం శ్రీనివాస్ అభ్యర్థిత్వంపై మరింత దృష్టిసారించనున్నది. చిన్న సినిమాల హిరో, హీరోయిన్లు ఆసంపల్లి శ్రీనివాస్ గురించి సోషల్‌మీడియా ద్వార ప్రచారం చేయటంతో ఆయన పార్లమెంటు పరిధిలోని ప్రజలకు మరింత చేరువవుతున్నారు. కాగా మరో రెండురోజుల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించనున్న నేపథ్యంలో పెద్దపల్లి స్థానం నుండి ఎవరికి టికెట్ దక్కుతుందో వేచిచూడాలి.

## అంజన్న సన్నిధీలో ముడుపు విప్పిన షుగర్ ఫ్యాక్టరీ ఉద్యమకారుడు



మల్యాల, ప్రభాత వార్త:

మూతపడ్డ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ని పునరుద్ధరించాలని గత పదేళ్ళుగా ఉద్యమం చేస్తున్న చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి చెరుకు రైతులతో కలిసి వచ్చి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తాను గత ఏడాది క్రితం కట్టిన ముడుపును విప్పి చెల్లించుకున్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని పోరాడుతున్న సందర్భంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు ఫ్యాక్టరీ తెరుస్తామని హామీ ఇవ్వడంతో ఈ మేరకు ఆయన సోమవారం కొండగట్టు అంజన్న సన్నిధీలో మొక్కు చెల్లించుకుని తలనీలాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు ముత్యం రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బాపన్న, ప్రవీణ్, నర్సారెడ్డి,



గంగారం, మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, నేరెళ్ళ సతీష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణచారి, ప్రకాష్ రెడ్డి, అనిల్, వినయ్, నర్సింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జలంధర్ పాల్గొన్నారు.

## బాదిత రైతులకు ఆర్దిక సహాయం అందించిన పొల్సాని....

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

బిజేపి జాతీయ నేత పొల్సాని సుగుణాకర్ రావు రైతుల కోసం గొప్ప పని చేశారు. గతనలబై ఏళ్లుగా భాజపాలో ఉంటూ ఎలాంటి పదవిలో ఉన్నార కూడా రైతుల పక్షాన నిలబడుతూ రైతుల కోసం తపించే ఆయన ప్రతి నిత్యం రైతుల బాగుకోసం పాటుపడుతారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 75 మంది రైతు కుటుంబాలకు.. హైదరాబాద్‌లోని వివేకానందలోసేవా సమితి అద్యక్షులు సీహెచ్ హన్యంత రావు ఆద్వర్యంలో ఒక్కొక్కొరికి రూ. 50 వేల ఆర్దిక సాయం అందజేసి వారి కుటుంబాల్లో ఆర్దిక భరోసా నింపారు. కరీంనగర్ కు చెందిన 20 మందికుటుంబాలకు కూడా ఆర్దిక సహయం కూడా ఇప్పించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన



కార్యక్రమంలో ముఖ్య అతిదిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హజరై బాదిత కుటుంబాలకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా బాదిత కుటుంబాలు సుగుణాకర్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం సోమవారం పనులు ప్రారంభించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో మంజూరైన నిధులతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మంథని అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మండల సెక్రటరీ కొలిపాక శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం లక్ష్మిరాజం, మాట్ల రవీందర్, ఇటిక్యాల రమేష్, అర్సం రవీందర్, దుండ్ర మధూకర్, అక్కపాక స్వామి, అల్లం జగన్, సొమిశెట్టి తిరుపతి, మంథని కుమారస్వామి, జాగరి సమ్మయ్య తదితరులున్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహార్ధశ

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్



మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నాయని మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల అభివృద్దికి మంత్రి శ్రీధర్‌బాబు రూ.7.57కోట్ల నిధులను ఈజిఎస్‌కింద మంజూరు చేశారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని గద్దలపల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆయన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అబివృద్ది పనులు కోట్లల్లో మంజూరైయ్యాయని ఒక్క మంథని నియోజకవర్గంలోనే దాదాపు రూ.200కోట్ల మేరకు అభివృద్ది పనులకు నిదులను మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేశాడని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ది పనులు జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మంథని రాకేష్, మాజీ వార్డు సభ్యురాలు అక్కపాక మమత సదయ్య, పుల్లే రవి, కొయ్యల మొండి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ లో ఉద్యోగాలకు 13 లోగా నమోదు చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధీ శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా ఇజ్రాయిల్ లో ఉద్యోగ నియామకాలు సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్ దేశంలో నిర్మల రంగంలో కార్మికులు సెట్టరింగు కార్మికులు, కార్పెంటర్లు, సిరామిక్, టైలంగ్, పాస్టర్ రింగ్, ఐరన్ బెండింగ్ గా పని చేయుటకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నందున ఈ ఉద్యోగాలలో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 13 లోగా తమ వివరాలను జగిత్యాలలోని కలెక్టరేట్ లో గల జిల్లా ఉపాధీ కల్పన అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు మార్చి 3 నుండి ఏప్రిల్ 3 వరకు హైదరాబాద్ లోని నేషనల్ అకాడమిక్ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో టామ్ కం ఆధ్వర్యంలో స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9985483931, 8247838789, 7893566493 లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కోరారు.

## ప్యాడులు,పెన్నులు పంపిణి..

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:

మండలంలోని రేణికుంట జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు ఎలుక రాజు ఆద్వర్యంలో పరీక్ష ప్యాడులు,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రదానకార్యదర్శి ఎలుక శ్రీధర్ పాఠశాల ప్రధానోపాద్యాయులు తదతరులు పాల్గోన్నారు.



# అనుమానంతో పెనుభూతంగా మారి హత్య ..

**నిందితుని అరెస్ట్**

రాయికల్, ప్రభాతవార్త

రాయికల్ మండలంలోని తాట్లావాయి గ్రామానికి చెందిన నాగెల్లి సురేష్ (24)అనే యువకున్ని అదే గ్రామానికి చెందిన వరసకు అన్న అయిన భూమేష్ తన భార్య లావణ్యతో సురేష్ సన్నిహితంగా ఉన్నాడన్నా అనుమానంతోనే హత్య చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘునందన్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించి, నిందితున్ని అరెస్ట్ చూపారు.

– హత్యకు గురైన సురేష్

మండలంలోని తాట్లావాయి గ్రామానికి చెందిన సురేష్ ఈ నెల 7న హత్యకు గురికాగా 8వ తేదిన మృతదేహం లభ్యమైంది. మృతుని తల్లి లక్ష్మీ వివరాల ప్రకారం ఈ నెల 7న తన సీడీ డిలక్స్ వాహనంపై పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి, ఆ రోజు రాత్రి ఇంటికి రాకపోవడం, ఫోన్ నెంబర్ స్విచ్ఆఫ్ రావడంతో గ్రామంలో తన చిన్నకొడుకు సురేష్ కోసం ఊర్లో ఆచూకి కోసం వెతికారు. ఈ నెల 8న ఉదయం ఆమె గ్రామస్తుల సహాయంతో వెతుకుతుండగా సురేష్ సీడీ డిలక్స్ ద్విచక్రవాహనం పొలం వద్ద గల చెరువు కట్టపై కనిపించగా, పక్కనే గల వ్యవసాయ బావి వద్ద చెప్పులు కనిపించగా బావిలో వెతుకగా బావిలో సురేష్ శవం దొరికింది. శవం తల, మెడపై పదునైన ఆయుదాలతో దాడి చేసి రక్తపు గాయాలు ఉండగా ఎవరో హత్య చేసి బావిలో పడేశారని అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, గత మూడు నెలల క్రితం నాగెల్లి భూమేష్ భార్య లావణ్యతో సురేష్ సన్నిహితంగా ఉన్నాడని అనుమానంతో అతనని ఎప్పటికైనా చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

**-నిందితుని అరెస్ట్**

సురేష్‌ను హత్య చేసిన నిందితుని పట్టుకున్న పోలీసులు హత్య వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘునందన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ ఆరీఫ్ అలీ ఖాన్‌లు డాగ్ స్వాడ్ బృందంతో సహా నేర స్థలమును సందర్శించి సాక్ష్యాదారాలను సేకరించారు. మృతుని తల్లి నాగెల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు లక్ష్మీ బావ కొడుకు నాగెల్లి భూమేష్‌పైన అనుమానం ఉన్నదన్న కోణంలో రెండు బృందాలతో అతని ఆచూకి కోసం వెతుకగా ఈ నెల 11న ఉదయం 6గంటలకు నిందితుడు తన ఇంటి వద్ద ఉన్నాడన్న సమాచారంతో అరెస్ట్ చేశామన్నారు. భూమేష్‌ను అదుపులోకి తీసుకొని సురేష్ హత్యపై విచారణ చేపట్టగా భూమేష్ దుబాయిలో ఉండగా అతని స్నేహితుల ద్వారా అతని భార్యతో వరకు తమ్ముడైన సురేష్ సన్నిహితంగా ఉండడంతో పాటూ ఇంటికి వెళ్తూ భార్యతో మాట్లాడుతున్నాడని తెలుసుకొని అనుమానం పెంచుకున్నాడు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో భూమేష్ దుబాయి నుండి ఇంటికి వస్తూ సురేష్‌ను హత్య చేసేందుకు కత్తిని తెచ్చుకున్నాడు. భూమేష్ భార్యతో సురేష్



సన్నిహితంగా ఉండడం చూసి చంపుతానని హెచ్చరించినా సురేష్ ప్రవర్తనలో మార్పురాకపోవడంతో హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలోనే దుబాయి నుండి వెంట తెచ్చుకున్న కత్తి కనబడకుండా తీసుకువెళ్లి దారి మధ్యలో గల ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఈ నెల 7న ఉదయం 8.30లకు సురేష్ కోసం వేచియున్నాడు. ఈ నేపథ్యంలోనే మృతుడు సురేష్ తన సీడీ డీలక్స్ ద్విచక్రవాహనంపై పొలానికి నీరు పెట్టేందుకు వస్తున్నాడు. అతనిని ఆపి తాను పొలం వైపు తాను వస్తానని తెలిపి ద్విచక్రవాహనంపై వెనుక కూర్చుని, అకస్మాత్తుగా వెనుక నుండి కత్తితో తలపై విచక్షణరహితంగా దాడి చేశారు. తీవ్ర గాయాలైన సురేష్ చనిపోయాడని గ్రహించి సురేష్ శవాన్ని బావిలో పడవేయగా, భూమేష్ సెల్ ఫోన్ సైతం బావిలో పడగా, హత్యకు వాడిని కత్తిని సైతం బావిలో పడేసి ఇంటికి వెళ్లాడు. ఇంటికి చేరుకున్న భూమేష్ ఎవరికీ అనుమానం రాకుండా వేములవాడు శివరాత్రి జాతరకు వెళ్లి అప్పటి నుండి తప్పించుకు తిరుగుతూ పోలీసు కత్తిని, అతని మొబైల్‌ను బావిలోంచి తీసి, మరో సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన నిందుతులను పట్టుకున్న పోలీసులను అభినందించారు.

# అధికారం పోయిన మీ మాసంలో దిగజారి మాట్లాడుతున్న కేటీఆర్

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అధికారం పోయిన మీ మాసంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులపై దిగజారి మాట్లాడుతున్నారని మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆరోపించారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మతి భ్రమించిన స్థితిలో కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో తెలియడం లేదని, కెకె మహేందర్‌రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. ఎండ కాలంలో సైతం ఎగువ మానేరుకు నీళ్లు వచ్చాయని గొప్పలు చెపుతున్న కేటీఆర్ ఆ నీళ్లు ఎక్కడి నుండి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. నీ అసమర్థత మూలంగా 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక, సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ 11వ ప్యాకేజీ పనులు పూర్తయి అక్కడ నిండగా మిగిలిన నీటితో మానేరు ప్రాజెక్టును నింపారనేది నిజం కాదాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా ఉండి కేటీఆర్ 10 ఏళ్లలో 9వ ప్యాకేజీ పనులు పూర్తిచేయలేకపోయిన అసమర్ధ మంత్రని ఎద్దెవ చేశారు, ఎన్నికల ముందు ఆదరా బాదరాగా శంఖుస్థాపనలు చేసిన కొత్తపల్లి డబుల్ రోడ్డు, లింగన్నపేట బ్రిడ్జి, గంభీరావుపేట–లింగన్నపేట నాల్గు లైన్ల విస్తరణ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయని మండిపడ్డారు. కేజీ టు పీజీ క్యాంపస్ నిర్మాణంలో పాత బిల్డింగులకు రంగులు వేసి కొత్త బిల్డింగ్‌లా చూపి కేటీఆర్ అనుచరులు రూ. 4 కోట్లు దండుకున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో ఎంతో అవినీతి జరిగిందని ఇవన్ని కేటీఆర్‌కు తెలియకుండా జరుగలేదన్నారు. ఇంత చేసి మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటేయాలని అడుగడడం సిగ్గు అనిపించడం లేదా, బీఆర్ఎస్‌కు ఓటేసి ప్రజలు మరోక్క సారి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి



పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్దులు కరవయ్యారని, కాంగ్రెస్ పార్టీపై అవాకులు, చవాకులు మాట్లాడితే రానున్న ఎన్నికలలో ప్రజలు మరింత బుద్ది చెప్పడం ఖాయమన్నారు. సెస్ డైరెక్టర్ హోదాలో ఉన్న నారాయణరావు కరంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలువకుండా ఉందని చెప్పడం సిగ్గనిపిస్తుందన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు ఒరుగంటి నర్సింలు, మేడ భాస్కర్, గంగి స్వామి, ఎడబోయిన ప్రభాకర్, వేశాల వెంకటి, జంగం రాజు, లచ్చయ్య, రాజిరెడ్డి, గౌరిశంకర్, కొక్కురాజం , గంద్యాడపు శంకర్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హైనా దాడుల్లో మృతి చెందుతున్న పసి లేగదూడలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో హైనా చేస్తున్న దాడుల్లో పసి లేగదూడలు మృతి చెందుతున్నాయి. ఈ దాడుల్లో చిన్న లేగదూడ పిల్లలే టార్గెట్ అవుతున్నాయి. ఆదివారం రోజున నవాబుపేట గ్రామానికి చెందిన దొంతరవేని రమేష్ తన వ్యవసాయ పొలం సమీపంలో పశువుల పాకలో కట్టివేసిన లేగదూడను హైనా దాడి చేసి చంపివేసిందని, చంపివేసిన లేగదూడ శరీరంలోని కొన్ని భాగాల్ని మాత్రమే తిని లేగదూడను అక్కడనే పడేసి వెళ్ళిన హైనా కాలి గుర్తుల ఆధారంగా హైనానే అని గుర్తించినట్లు రైతు తెలిపాడు. గత వారం రోజుల కిందట కూడా లంబాడిపల్లి గ్రామానికి చెందిన చందబోయిన పరశురాములు అనే రైతు యొక్క పెంపక పాడి లేగదూడను కూడా హైనా దాడి చేసి చంపివేసినట్లు తెలిపాడు. ఇలా అత్యంత చిన్న వయస్సు కలిగిన లేగదూడలు హైనా దాడుల్లో చనిపోవడం వలన నష్టంతో బాటు పాలు పితకటానికి కూడా



కష్టాలు పడవల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. బాధిత రైతులకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**13అంశాల ఆమోదం**



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ ఆధ్వర్యంలో మున్సిపల్ అత్యవసర సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 13అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వం నుండి టీయూఎఫ్ఐడీసీ నిధుల విడుదల కోసం ప్రయత్నం చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మెన్ లావణ్య మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ తిరుపతి, డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మీ, టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జేఏఓ శివకుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ వినతి**

మున్సిపల్ అత్యవసర సమావేశంలో బీజేపీ ప్రతిపక్ష నేత, కౌన్సిలర్ మాదవేని నరేష్ ఎమ్మెల్యే సంజయ్, చైర్మెన్ లావణ్య, కమీషనర్ తిరుపతిలకు పలు సమస్యలు పరిష్కరించాలని వితని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ భూములను కాపాడాలని, అట్టి భూములకు మున్సిపల్ నుండి కంచె వేయాలని కోరారు. పట్టణంలోని మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహం ఏర్పాటుకు ఆమోదం తెలుపుతున్నామన్నారు. ఈ సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులు సానుకూలంగా స్పందించారు.

**ఎమ్మెల్యేకు అయోధ్య రాముల వారి ప్రతిమల అందజేత**

కోరుట్ల మున్సిపల్ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, చైర్మెన్ లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ నాగభూషణంలకు అయోధ్య రాముల వారి ప్రతిమలు, కాశీ విశ్వనాథుల కాలభైర కంకణాలు అందజేశారు.

# ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునికి సన్మానం



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఆయనను స్థానిక అక్షర స్కూల్‌లో కోరుట్ల ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, జిల్లా ట్రస్మా కోశాధికారిగా, పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా పనిచేశామని, ఈ అనుభవంతోనే రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడంతో సంతోషంగా ఉందని, ఎన్నికకు సహకరించిన తోటి ట్రస్మా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కార్యదర్శి బండి మహదేవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చౌకి రమేష్, కుడేల రాజేంద్రప్రసాద్, దీపక్, బారీ, శంకర్‌శర్మ, వెంకట సిద్దార్థ, నాగభూషణం, దామోదర్, సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధిగా నీలి గాయత్రి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన నీలి గాయత్రిని రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధిగా నియమిస్తూ మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి నియామకపత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన గాయత్రి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, కార్యదర్శి పీసరి నర్సయ్య, రాష్ట్ర నాయకులు రమణి, రుద్ర శ్రీనివాస్, డాక్టర్ రఘు, సుఖేందర్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# నేడు బీఆర్ఎస్ బహిరంగ సభ

- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**కరీంనగర్ ప్రతినిధి ప్రభాతవార్త:** ఉద్యమాలకు పురిటి గడ్డ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన కరీంనగర్ గడ్డపై నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావంను బీఆర్ఎస్ పార్టీ పూరించనుంది... అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో మంగళవారం(నేడు) కదన బేరి సభ బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తుంది... ఈ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొని ప్రసంగించనున్నారు... పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో సభలో కేసీఆర్ ఎం మాట్లాడుతారు అనే విషయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది... ఒక వైపు పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడమే కాకుండా, మరోవైపు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు తెలుస్తోంది... ఇప్పటికే కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఎంపి వినోద్ కుమార్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే.. తెలంగాణ ఏర్పాటు తర్వాత జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ గెలిచారు.. అనంతరం 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలైయ్యారు... మరి ఈ సారి కూడా వినోద్ కుమార్‌కే పార్టీ టికెట్ కేటాయించడంతో ఆయన గెలుపే లక్ష్యంగా, పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారు... బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సభకు భారీ జన సమీకరణ చేసేందుకు కృషి చేస్తున్నారు... ఈ సభలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనేందుకు అవసరమైన చర్యలు పార్టీ అగ్ర నాయకులు తీసుకుంటున్నారు. ఈ సభలో రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ఏం వాక్యాలు చేయనున్నారో అనే విషయంపై కరీంనగర్ జిల్లాలో చర్చ నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి అనంతరం మొదటిసారిగా జరగుతున్న ఎన్నికలు కావడంతో కరీంనగర్ గడ్డపై పట్టు సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు... బీఆర్ఎస్ పార్టీపై కరీంనగర్ జిల్లాలో ఉన్న అభిమానాన్ని అందిపుచ్చుకొని ఎంపీ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు....

**- కదన భేరి సభకు అన్ని ఏర్పాట్లు చేశాం**

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు**



నేడు(మంగళవారం) కరీంనగర్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ కదన భేరి సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. సభను విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలి... కరీంనగర్ ఎంపీ స్థానాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటాము... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి మంచి పట్టుంది.. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.

# ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి



- అధికారులు సమన్వయంతో పని చేయాలి - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఆర్జీలను సంబంధింత అధికారులు పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని సూచించారు.పేద వర్గాల ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలు వారికి అందే విధంగా చూడాలని తెలిపారు. భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,ఉపాధి అవకాశాలు కల్పన, ఆర్థిక సహకారం వంటి అంశాలపై ఆర్జీలు రావడం జరుగుచున్నదని తెలిపారు. ఈరోజు ప్రజావాణికి 47 ఆర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఆయా ఆర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకోని జిల్లాలోని మజిద్,ఈద్గాల వద్ద మౌళిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. సోమవారం సమీకృత కార్యాలయంలో పీస్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు ఈద్గాల వద్ద నిత్యం పారిశ్యుద్ద పనులు చేయించాలని,తాగు నీటి సరఫరా చేయాలని అధికారులకు అదేశించారు. నమాజ్ సమయంలో విద్యుత్ అంతరాయం కల్గుకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఖబ్రస్థాన్ వద్ద మొరం పోసి చదును చేయాలని వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. పట్టణాలలో మున్సిపల్ గ్రామాల్లో గ్రామపంచాయితిల అధ్వర్యంలో సౌకార్యాలు కల్పించాలని అన్నారు. ట్రాపిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలిసులకు సూచించారు. రంజాన్ పండుగను శాంతి యుతంగా సుఖ శాంతులతో చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అర్డివో లు రమేష్, రాజశ్వేరి, రాధాబాయి, వేములవాడ డిఎస్పి నాగేంద్రచారి,డిఎస్‌వో జితేందర్, ఓఎస్‌డి సురేమియా తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేపట్టాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** రైతుల సహకారంతో సంఘాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవంపల్లి ప్రాథమిక సహకార సంఘంలో రూ.18లక్షల రూపాయలతో నూతన గోదాం భవనం నిర్మాణం, సమావేశ మంధిరం నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ముందుగా ఎమ్మెల్యే కవ్వంపల్లికి దేవంపల్లి సొసైటీ అధ్యక్షుడు కసిరెడ్డి లతాప్రభాకర్‌రెడ్డి, పాకలవర్గం ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కసిరెడ్డి లతాప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, ఉపాధ్యక్షుడు రాజేంద్రరెడ్డి, గసగంటి సంపత్, దేవేందర్‌రావు, చలిగంటి సంపత్, మర్రి ఓదెలు, కనకం అశోక్, చారి, సీఈవో మల్లికార్జున్ రెడ్డి, పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు తదితర లు పాల్గొన్నారు.



ప్రజా దర్బార్, ప్రజావాణి

# ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి





- ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేస్తా
- అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి
- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రజావాణికి 330 దరఖాస్తులు

**కరీంనగర్, ప్రభాతవార్త:** వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజా దర్బార్‌తో పాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజాదర్బార్, ప్రజావాణి దరఖాస్తులపై పెండింగ్‌లో పెట్టవద్దని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష జరుపుతానని వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అన్ని అంశాలతో ఆయా మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు 20 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతి ఫిర్యాదుపై పూర్తి వివరాలు తెలుసుకొని పేదలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని సూచించారు. ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 330 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 24, డిపిఓ కార్యాలయానికి 17, ఆర్డిఓ కార్యాలయానికి 14, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 30, కొత్తపెల్లి తహసిల్దార్ కార్యాలయానికి 21, మానకొండూర్ 17, చొప్పదండి 14, శంకరపట్నం 13, హుజురాబాద్ 13, తిమ్మాపూర్ 11, వీణవంక తహసిల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వారధి సొసైటీ కార్యాలయానికి 9 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**పోషన్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ...** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న పోషణ్ వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన పోషణ్ పక్వాడా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పవన్‌కుమార్, ఆర్డిఓ కే.మహేశ్వర్, మున్సిపల్ కమీషనర్ బీ.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

- అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్


**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని శ్యాం ప్రసాద్ లాల్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలోకి వచ్చే ప్రజలకు ఎండాకాలం దృష్ట్యా చలివేంద్రాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాదవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వనంలోంచి జనంలోకి వచ్చిన వన్యప్రాణి

## కుక్కలు వెంబడిస్తే జింకను కాపాడిన గ్రామస్థులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అడవి విడిచి ఒక వన్యప్రాణి జనంలోకి వచ్చింది. గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీలోకి సోమవారం అడవి నుంచి వచ్చిన జింకను కుక్కలు తరుముతుండగా కాలనీకి చెందిన తోడేటి సుదర్శన్, బరిగేల బాలకిషన్, సతీష్, శంకర్‌లు స్పందించి కుక్కలను బెదిరించారు. ఆ సమయంలో జింక రక్షణ కోసం తెరచిఉన్న రాగుల కిషన్ ఇంటిలోని గేటులోనికి వెళ్లగా తక్షణం గేటును మూసివేసి కాలనీవాసులు స్థానిక ఎస్సై రామ్మోహన్‌కు సమాచారమందించారు. కుక్కల దాడితో గాయాలయిన జింకకు స్థానిక పశు వైద్యులచే ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం ఫారెస్ట్ ఎఫ్ఎస్ఓ మంజుల, వాచర్ రమేష్‌లకు సమాచారం ఇవ్వడంతో జింకను కరీంనగర్ ఎల్ఎండిలోని జింకల పార్కుకు తరలించారు. జింకను చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# పిట్‌మెంట్ ప్రకటనపై సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం 21శాతం పిట్‌మెంట్ ప్రకటించడాన్ని హర్షిస్తూ సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. పభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలోని ప్రజలందరికి ఇక నుంచి అన్ని మంచి రోజులేనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు రఘువేందర్‌రెడ్డి, మేడ భాస్కర్, ఓరుగంటి నర్సింలు, పంతం సురేష్, గౌరి శంకర్, ఎడబోయిన ప్రభాకర్, జంగం రాజు, వేశాల వెంకటి, గంద్యాడపు శంకర్, లచ్చయ్య, శ్రీనులతో పాటు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో బిల్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గృహజ్యోతి పథకంలో జీరో బిల్లు రాని లబ్దిదారులు ఆందోళన పడవద్దని మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఏఈ బుషికలు తెలిపారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో తెల్లరేషన్‌కార్డు ఉండి 200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించిన వియోగదారులందరికి జీరో బిల్లు అమలవుతాయన్నారు. అర్హులై ఉండి జీరో బిల్లులు రాని వారు ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు రశీదు, తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జీరో బిల్లు రాలేదని ఎవ్వరు ఆందోశన పడవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరికి జీరో బిల్లు అమలవుతుందని పేర్కొన్నారు.

# శ్రీమల్లికార్జున యాదవ సంఘం నూతన కమిటీ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘ సమావేశంలో శ్రీ మల్లికార్జున స్వామి సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సందవేని గంగన్న, ఉపాధ్యాక్షుడిగా సందేవేని సతీష్,ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకటేష్,కోశాధికారిగా కాలువ కొమురయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా కమిటీ సభ్యులుకు మండల పరిషత్ ఉపాధ్యాక్షులు,ఆవుల సత్తయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆవుల లచ్చన్న,సందేవేని ప్రభాకర్,పాలగాని నాగన్న,రేషవేని మల్లయ్య,మహేష్,శేఖర్,మధు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అక్కపెల్లి రాజరాజేశ్వరుడి హుండీ ఆదాయం రూ.2.22 లక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి క్షేత్ర శివారున గల శ్రీ అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించగా రూ.2,22,400 ఆదాయం సమకూరింది.అలాగే మిశ్రమ బంగారం 1.5 గ్రాములు,మిశ్రమ వెండి 335 గ్రాములు సమకూరాయి.ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం సూపరింటెండ్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,దేవస్థానం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ధర్మపురి,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో ధర్మపురి మండలం,మగ్గిడిలోని మోడల్ విద్యార్థిని భూక్య శ్రావణి జూనియర్ లెవెల్ మహిళా విభాగంలో గోల్డ్ మోడల్ సాధించింది.అలాగే బాలుర విభాగంలో పుట్టకొక్కుల శ్రావణ్‌కుమార్ సిల్వర్ మోడల్ సాధించాడు.గోల్డ్ మోడల్ సాధించిన శ్రావణికి స్ట్రాంగ్ ఉమెన్‌గా అవార్డు అందించారు.తమ పాఠశాల విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున పాఠశాల ప్రిన్సిపల్ ముత్యం బుచ్చన్న,పిడి రాజేంధర్‌లు అభినందించారు.

# ఇసుక తవ్వకాలతో అడుగంటుతున్న భూగర్భ జలాలు

## – పంటలు ఎండిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మానేరు పరివాహక, ఉప నదులు, హుస్సేన్ మియా వాగు, చలివాగు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం వాటిల్లుతోందని ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వందలాది లారీల్లో ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయి యాసంగి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించడం లేదని వాపోయారు. ఇసుక తోడటం వల్ల నీరు లేక బోర్లు ఎండి రైతుల పంట చేతికి రాకుండా పోయే ప్రమాద ఘంటికలు ఉత్పన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని, పంటలు ఎండిన రైతులకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోడ అరవింద్, నీరటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్లు ఇచ్చినట్లు మాజీ సర్పంచ్‌లకు పెన్షన్లు ఇవ్వాలి

## – తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల ఫోరం అడ్వైజర్ కొండూరి గాంధీ రావు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలోమాజీ ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్సీలకు ప్రభుత్వం పెన్షన్లు ఇస్తున్నట్లు మాజీ సర్పంచ్‌లకు కూడా పెన్షన్లు ఇవ్వాలని మాజీ సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ మాజీ సర్పంచ్‌ల ఫోరం అడ్వైజర్ కొండూరి గాంధీ రావు ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సర్పంచ్‌లు ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పని చేశారని, ప్రజా సేవ చేసిన సర్పంచ్‌లు తమ భూములు అమ్ముకొని అప్పుల పాలయ్యారని, మాజీ సర్పంచ్‌ల స్థితిగతుల మీద బిఆర్ఎస్ పార్టీ పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైన పట్టించుకోవాలని గాంధీ రావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్‌లు రాష్ట్ర మంత్రులను,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌తో చర్చించినట్లు, ఈ విషయాన్ని ముఖ్యంత్రి దృష్టికి తీసుకెళ్లి మాజీ సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మిరియాలు కర్ శ్రీనివాస్, రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్, కటుకం రాజిరెడ్డి, బుర్ర మల్లేశం గౌడ్, నారాయణ, బచ్చన్నపేట ఎల్లారెడ్డి, చందనగిరి గోపాల్, సంపూర్నూర్ మల్లేశం, మల్కాపేట రమేష్, జగిత్యాల, మంథని, పెద్దపల్లి మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పాల్గొన్నారు.

# నేటి హైటెక్ యుగంలో డిప్యూటీ సిఎంకు తప్పని కుల వివక్ష

## – సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## – కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

యాదాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరుపున వెళ్లిన దళిత డిప్యూటీ సిఎం మల్లు భటి విక్రమార్కను నేలపై కూర్చొబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి సతీమణులు సైతం కుర్చీలలో కూర్చొని మల్లు భట్టి విక్రమార్క పట్ల కుల వివక్ష పాటించారని, ఇది వారి అగ్ర కుల దురహంకారానికి నిదర్శనమని తక్షణమే సిఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేటి హైటెక్ యుగంలో సైతం ఒక గౌరవ పూర్వక పదవీలో ఉన్న డిప్యూటీ సిఎంకు కూడా కుల వివక్ష తప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుల వివక్ష సంఘటనలు నేటి హైటెక్ యుగంలో మాయని మచ్చలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, టెంపుల్ ఈవోపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నిరుపేదలకు, వికలాంగులకు అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




పట్టణానికి చెందిన కందుకూరి పద్మ–ప్రకాష్ రావు కుమారుడు కందుకూరి సాయి నిఖిల్–అఖిల ప్రథమ వివాహ వార్షికోత్సవంను పురస్కరించుకొని స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పలువురు నిరుపేదలకు, స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం చేసి, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, దూడం రమేష్, కుమార్ కిషోర్, గూడ రమేష్ శర్మ, కామని వెంకట రమణ, అమిరిశెట్టి తిరుపతి, బైరగోని ప్రభాకర్, జూపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

## – బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రావణ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



అసాంఘి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, జూదం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్న చదువులు చదివి లక్ష్యం వైపు పయనించాలని యువతకు సూచించారు. గ్రామాల్లో ఏమైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మున్సిపల్‌ను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తా

## – ఆదాయ వ్యయాలపై బడ్జెట్ సమావేశం

## – మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బడ్జెట్ సమావేశం 2024–25 సంవత్సర ఆర్థిక ఆదాయ వ్యయాలపై మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్‌ను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరిచేందుకు స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు సహకారంతో నిధులు వెచ్చించి మానేరు వాగు నుంచి శాశ్వత మంచినీటి పరిష్కారానికి పాలక వర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తామని, అలాగే మున్సిపల్‌లో ఉన్న ఇతర సమస్యలను ఆయా వార్డు కౌన్సెలర్లసౌజన్యంతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని తెలటిపారు. నా బడ్జెట్ మొత్తం 960.67లక్షలు కాగా, 2024–25 సంవత్సరం సాధారణ నిధులు అంఛనా ఆదాయం 291.77లక్షలు కాగా, అంఛనా వ్యయం 307.59లక్షలు, 2023–24 సంవత్సరపు సవరణ అంఛనా ఆదాయం 270.57 లక్షలు కాగా, వ్యయం 253.95 లక్షలుగా పేర్కొన్నారు. మిగులు ఆదాయం 13.35లక్షలని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ కట్ల వేణు మాదవ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సెలర్లు పసెడ్ల మమత, నిషాద్, ఊట్ల వర ప్రదీప్, కూకట్ల గోపీ, చింతల సునీత, గొట్టం లక్ష్మి, అనుమల అరుణ, రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, కో ఆప్షన్లు సయ్యద్ ఫాతిమా, మెంగాని రాధా, మెనేజర్ అలీముద్దీన్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.